

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 04, ఏప్రిల్ 2026 | 16 పేజీలు




## డిగ్రీ కళాశాలలో

2లో

# ఎఫ్ఆర్ఎస్

- ప్రత్యేక యాప్ ప్రవేశపెట్టిన విద్యాశాఖ
- ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి ఎఫ్ఆర్ఎస్
- ఇక హాజరు పట్టికతో పనిలేదు
- తరగతులకు డుమ్మా కొట్టే వీలు లేదు

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో : ప్రభుత్వ విద్యాసంస్థల్లో హాజరు శాతాన్ని పెంచేందుకు, విద్యార్థులు క్రమం తప్పకుండా తరగతులకు హాజరయ్యేలా విద్యాశాఖ వినూత్న సంస్కరణలకు శ్రీకారం చుట్టి అమలు చేస్తుంది. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల్లో, జూనియర్ కాలేజీల్లో, గురుకులాల్లో ఎఫ్ఆర్ఎస్ అమలు చేస్తున్నారు. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులకు కూడా ఎఫ్ఆర్ఎస్ వర్తించేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. ఉపాధ్యాయులు కూడా సకాలంలో పాఠశాలలకు, కళాశాలలకు హాజరయ్యేలా ఎఫ్ఆర్ఎస్ తోడ్పడుతుంది. విద్యాసంస్థల్లోకి చేరుకోగానే ఉపాధ్యాయులు వెంటనే యాప్ ద్వారా ఎఫ్ఆర్ఎస్ నమోదు చేసుకుంటున్నారు.



2లో

## వరంగల్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో వెలుగులోకి వచ్చిన

# అవినీతి వ్యవహారం

### రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది

హన్మకొండ బ్యూరో, ప్రభాత వార్త : అవినీతి నిరోధక శాఖ అధికారులు గురువారం ఆకస్మికంగా నిర్వహించిన తనిఖీల్లో సంచలన విషయాలు బయటపడ్డాయి. కార్యాలయంలో జరుగుతున్న అక్రమ లావా దేవీలు, అనధికారిక వ్యక్తులతో సబ్ రిజిస్ట్రార్లు కొనసాగిస్తున్న సంబం ధాలు ఈ దాడుల్లో బట్టబయలయ్యాయి. సబ్ రిజిస్ట్రార్లుగా పనిచేస్తున్న జమాల్పూర్ రామ్ నర్సింహారావు, దేవులూరి ఆనంద్ తమ అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ కార్యాలయంలో ఇద్దరు వ్యక్తులను అనధికారికంగా డాక్యుమెంట్ రైటర్లుగా నియమించుకున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ వ్యక్తులు అధికారులతో కలిసి రిజిస్ట్రేషన్ల పేరుతో భారీగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు దర్యాప్తులో తేలింది.

## అతుకులబొంతగా

# హైవే 163..



- నాణ్యతలేమితో చెదిరిపోయిన తారు
- పట్టించుకోని హైవే అధికారులు
- నిత్యం చోటు చేసుకుంటున్న ప్రమాదాలు
- వాహనదారుల ఆగ్రహం

2లో



మల్లంపల్లి, ప్రభాతవార్త: తెలంగాణలోని అత్యంత ప్రాధాన్యత కలిగిన జాతీయ రహదారి ఎన్‌హెచ్ 163 ప్రస్తుతం నిర్మాణ లోపాలతో ప్రజల మానసిక శాంతిని దెబ్బతీస్తోంది. హైదరాబాద్ నుండి ములుగు మీదుగా ఛత్తీస్గడ్ వరకు సాగే ఈ రహ దారి మల్లంపల్లి - మహమ్మద్ గౌస్‌పల్లి మధ్య నాలుగు కిలోమీటర్ల విస్తీర్ణంలో చివరిదశలో వేయబడిన డాంబర్ తారు అంతకంతకూ చెదిరిపోతూ ప్రమాదాలకు ఆహ్వానం పలుకుతోంది. గత మూడేళ్లుగా ఎన్ హెచ్ 163 విస్తరణ పనులు చేపడుతున్న సంస్థకి కేంద్ర ప్రభుత్వం రూ.350 కోట్ల నిధులు కేటాయించగా, ఇందులో భాగంగా 30 కిలోమీటర్ల మేర నాలుగు లైన్ల రహదారి నిర్మాణం చేపట్టింది.




# అతుకులబొంతగా హైవే 163...

## నాణ్యతలేమితో చెదిరిపోయిన తారు
## పట్టించుకోని హైవే అధికారులు
## నిత్యం చోటు చేసుకుంటున్న ప్రమాదాలు
## వాహనదారుల ఆగ్రహం

**మల్లంపల్లి, ప్రభాతవార్త:** తెలంగాణలోని అత్యంత ప్రాధాన్యత కలిగిన జాతీయ రహదారి ఎన్‌హెచ్ 163 ప్రస్తుతం నిర్మాణ లోపాలతో ప్రజల మానసిక శాంతిని దెబ్బతీస్తోంది. హైదరాబాద్ నుండి ములుగు మీదుగా ఛత్తీస్గఢ్ వరకు సాగే ఈ రహదారి మల్లంపల్లి – మహమ్మద్ గౌస్‌పల్లి మధ్య నాలుగు కిలోమీటర్ల విస్తీర్ణంలో చివరిదశలో వేయబడిన డాంబర్ తారు అంతకంతకూ చెదిరిపోతూ ప్రమాదాలకు ఆహ్వానం పలుకుతోంది. గత మూడేళ్లుగా ఎన్ హెచ్ 163 విస్తరణ పనులు చేపడుతున్న సంస్థకి కేంద్ర ప్రభుత్వం రూ.350 కోట్ల నిధులు కేటాయించగా, ఇందులో భాగంగా 30 కిలోమీటర్ల మేర నాలుగు లైన్ల రహదారి నిర్మాణం చేపట్టింది. కానీ ప్రారంభం నుండి నిర్మాణ నాణ్యతపై అనుమానాలు తలెత్తుతూనే ఉన్నాయి. తాజాగా మల్లంపల్లి – గౌస్‌పల్లి మధ్య వేసిన తారు రోడ్డు చెదిరిపోతుండగా ఇప్పటికే పలుమార్లు అతుకులు వేయగా, మళ్లీ అదే చోట్ల తారు చెదిరిపోతూ పదుల సార్లు రోడ్డు చెదిరిపోగా మళ్లీ ప్యాచ్ వర్క్ అవసరం పడేలా మారడమే ఇందుకు నిదర్శనం అని, జాతీయ రహదారిపై ప్యాచ్ వర్క్ లు కాంట్రాక్టర్ నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనమని జిల్లా వాసులు భావిస్తున్నారు.

### హైవేనా....? అతుకుల బొంత...?

హైవే 163 లో మమ్మద్ గౌస్ పల్లి నుండి మల్లంపల్లి మధ్య చివరి లేయర్ తారు వేసి సంవత్సరం కాకముందే పలుమార్లు తారు చెదిరిపోయి గుంతలు ఏర్పడగా వాటిని సరి చేసేందుకు ప్యాచ్ వర్క్ చేసిన కాంట్రాక్టర్ ఆ తర్వాత కూడా పదుల సంఖ్యలో తారు చెదిరిపోతూ ఉండగా ప్యాచ్ వర్క్ లకు ప్రాధాన్యతమిస్తూ వస్తుండడంతో దాదాపు హైవేపై అన్ని అతుకులే కనిపిస్తుండటం, వేగంగా వెళ్లే వాహనాలు ఊగిసలాడుతూ కుదుపులకు లోన్ అవుతుండడంతో వాహనదారులు హైవేను చూస్తూ అతుకుల బొంతగా విమర్శిస్తున్నారు.

### రహదారి ప్రమాదాలకు ఎవరు బాధ్యత వహించాలి?

రోడ్డును పునరుద్ధరించేందుకు గుంతలు పడ్డచోట హైవేపై రహదారిని తవ్వి అటుకుల వల్ల వేగంగా వెళ్లే భారీ వాహనాలు, ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు అని,రద్దీ సమయాల్లో చిన్నపాటి గుంతలే పెద్ద ప్రమాదాలకు దారి తీసే పరిస్థితి ఉంటుంది అని, ఇక మల్లంపల్లి బ్రిడ్జి వద్ద



తారు పొంగిపోవడంతో బ్రిడ్జ్ కి తారుకు మధ్య వ్యత్యాసం వల్ల రాత్రిళ్ళు వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయని, హైవేపై ప్రయాణిస్తున్న వాహనదారుల ప్రాణాలకు ముప్పు ఏర్పడితే దానికి బాధ్యత ఎవరిది?" అంటూ స్థానికులు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు.

### పునరావృతం అవుతున్న చర్యలేమీ...

పునరుద్ధరణ పేరుతో పదే పదే తవ్వడం, తిరిగి తారు వేయడం వల్ల నిత్యం రహదారిపై గుంతలు ఏర్పడి వాహనదారులు ఇబ్బంది పడుతున్నప్పటికీ సంబంధిత కాంట్రాక్టర్ పై ఒక్క నోటీసు కూడా ఇవ్వకపోవడం ఆశ్చర్యకరం అని, సంబంధితశాఖలు నిద్రపోతే నిర్మాణ సంస్థలు బాధ్యత లేకుండా పనులు పూర్తిచేస్తుంటే, ప్రజల ప్రయాణం సురక్షితంగా ఎలా సాగుతుంది అని, కాంట్రాక్ట్ సంస్థపై చర్యలు తీసుకొని బ్లాక్ లిస్ట్ చేయాలి అని, భవిష్యత్తులో ఇటువంటి లోపాలు తలెత్తకుండా ప్రత్యేక నిఘా వ్యవస్థ ఏర్పాటుచేయాలి అని జిల్లా ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. హైవే నిర్మాణం అంటే ప్రజల ప్రాణాలతో ఆటలాడే పని కాదు అని, తారు చెదిరిపోవడం వాహనదారులకు ప్రమాదకరమే కాక, నిర్మాణ కుంభకోణాలకు సంకేతంగా మారుతోంది అని, హైవే పై అడుగుకు ఒక బతుకు చొప్పున అటుకుల బొంతగా మారిన హైవే పరిస్థితి ఏమిటోనన్న భయం ప్రజల్లో నెలకొంది. ఇప్పటికైనా అధికారులు మేల్కొని బాధ్యులను ప్రశ్నించాలి, హైవేను సురక్షితంగా, నాణ్యతతో పూర్తి చేయించాలి అన్నదే ప్రజల డిమాండ్.

### నాణ్యతతో హైవేపనులు పూర్తి చేయాలి
### మల్లంపల్లి ఉపసర్పంచ్ అంకం సురేష్.



జాతీయ రహదారి 163 పై జరుగుతున్న విస్తరణ పనులు నాణ్యత లేకుండా జరగడంతో రోడ్డు చెదిరిపోయే గుంతలు పడుతున్నాయి. నిత్యం రద్దీగా ఉండే హైవేపై గుంతల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి కావున నాణ్యత పాటిస్తూ హైవే నిర్మాణం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలి.



# వరంగల్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో వెలుగులోకి వచ్చిన అవినీతి వ్యవహారం


## రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది

**హన్మకొండ బ్యూరో, ప్రభాత వార్త :** అవినీతి నిరోధక శాఖ అధికారులు గురువారం ఆకస్మికంగా నిర్వహించిన తనిఖీల్లో సంచలన విషయాలు బయటపడ్డాయి. కార్యాలయంలో జరుగుతున్న అక్రమ లావా దేవీలు, అనధికారిక వ్యక్తులతో సబ్ రిజిస్ట్రార్లు కొనసాగిస్తున్న సంబం ధాలు ఈ దాడుల్లో బట్టబయలయ్యాయి. సబ్ రిజిస్ట్రార్లుగా పనిచేస్తున్న జమాల్పూర్ రామ్ నర్సింహారావు, దేవులూరి ఆనంద్ తమ అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ కార్యాలయంలో ఇద్దరు వ్యక్తులను అనధికారికంగా డాక్యుమెంట్ రైటర్లుగా నియమించుకున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ వ్యక్తులు అధికారులతో కలిసి రిజిస్ట్రేషన్ల పేరుతో భారీగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు దర్యాప్తులో తేలింది. తనిఖీల్లో మరో కీలక అంశం వెలుగులోకి వచ్చింది. కార్యాలయంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తిగా తమ నియంత్రణలోకి తీసుకున్న ఈ అనధికారిక రైటర్లు పంపిన పత్రాలకే ప్రాధాన్యత ఇస్తూ సబ్ రిజిస్ట్రార్లు పని చేస్తున్నట్లు వెల్లడైంది. మిగతా ప్రజల పత్రాలు పట్టించుకోకుండా ఆలస్యం చేస్తూ ఇబ్బందులకు గురి చేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో అధికారులు కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న సుమారు 70 డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. అంతేకాకుండా సబ్ రిజిస్ట్రార్లు, డాక్యుమెంట్ రైటర్ల మధ్య జరిగిన ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన వివరాలు వాట్సాప్ చాట్ల రూపంలో బయట పడ్డాయి. గత ఏడాది కాలంలోనే ఈ అక్రమ వ్యవహారాల ద్వారా సుమారు రూ.42 లక్షలు లంచాల రూపంలో వసూలు చేసినట్లు ఏసీబీ అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. కార్యాలయంలో సోదాలు ముగిసిన తర్వాత ఏసీబీ బృందాలు ఇద్దరు అధికారుల నివాసాలపై కూడా ఏకకాలంలో దాడులు నిర్వహించాయి. ఈ తనిఖీల్లో లక్షలాది రూపాయల నగదు, అనుమానాస్పద ఆస్తులకు సంబంధించిన పత్రాలు బయట పడటం సంచలనం రేపింది. అయితే అత్యంత షాకింగ్ అంశం ఏమిటం టే.. ఒక అధికారి ఇంట్లోనే 200కు పైగా ప్రభుత్వానికి సంబం ధించిన రిజిస్ట్రేషన్ పత్రాలు లభించడం. సాధారణంగా కార్యాలయంలో ఉండా ల్సిన ఈ ముఖ్యమైన పత్రాలు వ్యక్తిగత ఇళ్లలో ఎందుకు ఉన్నాయనే అంశంపై అధికారులు తీవ్రంగా అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది. ప్రభుత్వ నిబంధనలను పూర్తిగా విస్మరించి, ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడిన ఈ ఇద్దరు సబ్ రిజిస్ట్రార్లపై ఏసీబీ కేసులు నమోదు చేసింది. ప్రస్తుతం స్వాధీనం చేసుకున్న నగదు, డాక్యుమెంట్లు, డిజిటల్ ఆధారాలను అధికారులు విశ్లేషిస్తున్నారు. ఈ కేసులో మరిన్ని సంచలన విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశముందని భావిస్తున్నారు. పూర్తి స్థాయి దర్యాప్తు అనంతరం మరిన్ని వివరాలు బయటపడనున్నాయి.

# డిగ్రీ కళాశాలలో ఎఫ్‌ఆర్‌ఎస్

## ప్రత్యేక యాప్ ప్రవేశపెట్టిన విద్యాశాఖ
## ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి ఎఫ్‌ఆర్‌ఎస్
## ఇక హాజరు పట్టికతో పనిలేదు
## తరగతులకు డుమ్మా కొట్టే వీలు లేదు

**ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో :** ప్రభుత్వ విద్యాసంస్థల్లో హాజరు శాతాన్ని పెంచేందుకు, విద్యార్థులు క్రమం తప్పకుండా తరగతులకు హాజరయ్యేలా విద్యాశాఖ వినూత్న సంస్కరణలకు శ్రీకారం చుట్టి అమలు చేస్తుంది. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల్లో, జూనియర్ కాలేజీల్లో, గురుకులాల్లో ఎఫ్‌ఆర్‌ఎస్ అమలు చేస్తున్నారు. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులకు కూడా ఎఫ్ ఆర్ ఎస్ వర్తించేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. ఉపాధ్యాయులు కూడా సకాలంలో పాఠశాలలకు, కళాశాలలకు హాజరయ్యేలా ఎఫ్‌ఆర్‌ఎస్ తోడ్పడుతుంది. విద్యాసంస్థల్లోకి చేరుకోగానే ఉపాధ్యాయులు వెంటనే యాప్ ద్వారా ఎఫ్‌ఆర్‌ఎస్ నమోదు చేసుకుంటున్నారు. ఆ తర్వాత విద్యార్థుల ఎఫ్‌ఆర్‌ఎస్ కూడా నమోదు చేస్తున్నారు. ఈ నేపథ్యంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో కూడా( ఫేషియల్ రికగ్నేషన్ సిస్టం) ఎఫ్ ఆర్ ఎస్ విధానాన్ని ఏప్రిల్ ఒకటి నుంచి అమలు చేస్తున్నారు. విద్యార్థులతో పాటు లెక్చరర్లు కూడా ఎఫ్ ఆర్ ఎస్ విధానాన్ని పాటించాలని ఉన్నత విద్యాశాఖ ఆదేశాలు జారీ చేయడంతో అమలు చేసే దిశగా చర్యలు కొనసాగుతున్నాయి. ఉమ్మడి జిల్లా పరిధిలోని డిగ్రీ కళాశాలల్లో బయోమెట్రిక్ స్థానంలో ముఖ గుర్తింపు విధానాన్ని ప్రవేశపెట్టారు. ఉమ్మడి జిల్లాలో ప్రభుత్వ ఎయిడెడ్ డిగ్రీ కాలేజీల్లో విద్యార్థులకు, లెక్చరర్లకు, అధ్యాపకేతర సిబ్బంది ఎఫ్ ఆర్ ఎస్ విధానాన్ని పాటించాల్సిందిగా విద్యాశాఖ ఉన్నత అధికారులు ఆదేశాలు జారీ చేయడంతో ఈ విధానాన్ని అమలు చేస్తున్నారు. పైలెట్ ప్రాజెక్టుగా మార్చి 15 నుంచి కొన్ని కాలేజీల్లో ఎఫ్ ఆర్ ఎస్ అమలు చేస్తున్నారు. అనుకూలమైన పరిస్థితులు ఉండడంతో డిగ్రీ కాలేజీల్లో ప్రవేశపెట్టారు. ఇంతకుముందు డిగ్రీ కాలేజీల్లో లెక్చరర్లకు బయోమెట్రిక్ విధానం అమలు చేశారు. సాంకేతిక సమస్యలు ఉత్పన్నం కావడంతో ఉన్నత విద్యాశాఖ స్మార్ట్ ఫోన్ ఉపయోగించి హాజరు నమోదు చేసేందుకు ఎఫ్ ఆర్ ఎస్ యాప్ ప్రవేశపెట్టింది. రెఈంట్




ఏఐ సొల్యూషన్స్ సంస్థ రూపొందించిన ప్రత్యేక మొబైల్ యాప్ ద్వారా ఈ విధానం కొనసాగిస్తున్నారు. అధ్యాపకులు తమ స్మార్ట్ ఫోన్ ద్వారా తరగతి గదిలో విద్యార్థుల ఎఫ్‌ఆర్‌ఎస్ వెంటనే నమోదు చేయవచ్చు. విద్యార్థులు లెక్చరర్లు ఈ యాప్ లో తమ పేర్లు ముఖాన్ని నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఆ తర్వాత ప్రతిరోజు ప్రతి పీరియడ్లో హాజరు నమోదు చేయాల్సి ఉంటుంది. కళాశాలల లొకేషన్లలో మాత్రమే ఈ యాప్ పనిచేస్తుంది. ఈ హాజరు నేరుగా ఉన్నత విద్యాశాఖ సర్వర్లో నమోదవుతుంది. దీని ప్రకారం విద్యార్థుల హాజరు శాతం తెలిసిపోతుంది. ఎఫ్ ఆర్ ఎస్ తో ఇక హాజరు పట్టికలతో పని లేకుండా పోయింది. కాగా 202526 విద్యా సంవత్సరంలో డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థులు రెండవ సెమిస్టర్ లో రెండవ సంవత్సరం విద్యార్థులు నాలుగో సెమిస్టర్ లో ఉండగా వీరికి యాప్ ను ఉపయోగించి హాజరు నమోదు చేస్తున్నారు. 75 హాజరు ఉన్న విద్యార్థులకు మాత్రమే ఉపకార వేతనాలను చెల్లించనున్నారు. అంతకు తక్కువగా హాజరు శాతం ఉంటే ఉపకార వేతనాలను నిలిపివేస్తారు. అంతేకాకుండా ఫీజు రియంబర్స్మెంట్, ఉపకార వేతనాలు నిధులు దుర్వినియోగం కాకుండా నియంత్రించవచ్చని అధికారులు భావిస్తున్నారు. ప్రైవేటు కళాశాలకు దీటుగా ప్రభుత్వ కళాశాలల్లో హాజరు శాతాన్ని పెంచాలంటే ఎఫ్ ఆర్ ఎస్ విధానం సరైనదిగా భావిస్తున్నారు. పాఠశాలల్లో, జూనియర్ కాలేజీల్లో ఈ విధానం విజయవంతం కావడంతో డిగ్రీ కాలేజీల్లో కూడా విజయవంతంగా కొనసాగుతున్న నేపథ్యంలో విద్యార్థుల హాజరు శాతం మరింత పెరగనుంది. హాజరు శాతం 75 శాతం ఉండాలని నిర్ణయించిన నేపథ్యంలో తప్పనిసరిగా విద్యార్థులు తరగతులకు హాజరు కాక తప్పదు. లేనిపక్షంలో ఫీజు రియంబర్స్మెంట్, ఉపకార వేతనాలను పొందే అవకాశాన్ని కోల్పోతారు. ప్రైవేటు కాలేజీల్లో ఎఫ్ ఆర్ ఎస్ అమలు చేయకపోవడంపై ప్రభుత్వ కళాశాలల లెక్చరర్లు, అసోసియేషన్ నాయకులు పెదవి విరుస్తున్నారు. ప్రైవేటు కాలేజీల్లో కూడా ఎఫ్ ఆర్ ఎస్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ ఎఫ్ ఆర్ ఎస్ విధానం ప్రభుత్వ డిగ్రీ కళాశాలల బలోపేతానికి విద్యార్థుల హాజరు శాతాన్ని పెంపొందించేందుకు ఎంతగానో తోడ్పడనుంది. ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో చేరే విద్యార్థుల సంఖ్య తగ్గుతున్న నేపథ్యంలో విద్యార్థుల ఇష్టానికి అనుగుణంగా కొత్త కొత్త కోర్సులను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారు. ఉపాధి అవకాశాలు కల్పించే కోర్సులను కూడా డిగ్రీ కాలేజీల్లో ప్రవేశపెట్టారు. సైబర్ క్రైమ్ కు సంబంధించి కోర్సులను కూడా అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. రెగ్యులర్ కోర్సులతోపాటు ఉపాధి అవకాశాలకు సంబంధించి కోర్సులను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న నేపథ్యంలో తరగతులకు విద్యార్థులు హాజరయ్యేలా ఎఫ్‌ఆర్‌ఎస్ విధానం ప్రవేశ పెట్టడం విద్యార్థులకు ప్రయోజనాన్ని కల్పిస్తుంది. ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో చదివే విద్యార్థులు రెగ్యులర్గా తరగతులకు హాజరైనప్పుడే పాఠాలను విని పరీక్షలను కూడా మంచిగా రాసే అవకాశం ఉంటుంది. ప్రత్యేక తరగతులు నిర్వహించని నేపథ్యంలో క్రమం తప్పకుండా తరగతులకు హాజరవుతే విద్యార్థులకు ఫలితం కలుగుతుంది. ఎఫ్ ఆర్ ఎస్ విధానం మంచి ఫలితాలను ఇస్తుందని విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపకులు అభిప్రాయపడుతున్నారు.




## ప్రమాదాల నివారణకే చెట్ల తొలగింపు

**1వ వార్డు సభ్యురాలు కొండపర్తి జ్యోతి రవి**

**స్వయంగా పనులను పర్యవేక్షించిన**

**సర్పంచ్ పంతకాని సడవలి**

కాటారం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త




జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం గ్రామపంచాయతీ పరిధిలోని ఒకటో వార్డులో పారిశుధ్య పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. గ్రామ సర్పంచ్ పంతకాని సడవలి మరియు ఉపసర్పంచ్ కొండ గొర్ల బానయ్య ఆదేశాల మేరకు శుక్రవారం ఒకటో వార్డులోని ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న పిచ్చి చెట్లు, తుమ్మ చెట్లను తొలగించారు. ఈ సందర్భంగా ఒకటో వార్డు సభ్యురాలు కొండపర్తి జ్యోతి రవి స్వయంగా పనులను పర్యవేక్షి  ంచి, జేసీబీ మరియు కార్మికుల సహాయంతో రోడ్డుకు అడ్డంగా ఉన్న పొదలను క్లియర్ చేయించారు. రహదారి వెంట దట్టంగా పెరిగిన చెట్ల వల్ల వాహనదారులు, బాటసారులు ఇబ్బందులు పడుతున్నారని, ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని గుర్తించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె తెలిపారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా వార్డులో పారిశుధ్యాన్ని మెరుగుపరుస్తామని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటామని వార్డు సభ్యురాలు పేర్కొన్నారు. రోడ్డు క్లియర్ చేయడంతో వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## కుమారుడి పుట్టినరోజున మానవత్వాన్ని చాటుకున్న ఉపసర్పంచ్ ములుకల నాగేష్

**ఆదర్శప్రాయంగా శ్రీతన్ పుట్టినరోజు వేడుకలు**

**హెచ్.ఎం.ఆర్.డి.ఎస్ ఆశ్రమంలో అన్నదానం**

కాటారం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త



జిల్లా కేంద్రంలోని మానవ హక్కుల వికలాంగుల స్వచ్ఛంద సేవా సంస్థలో గంగారం ఉపసర్పంచ్ ములుకల నాగేష్ మానస దంపతుల ప్రథమ కుమారుడు శ్రీతన్ పుట్టినరోజు వేడుకలను అత్యంత అర్థవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని చిన్నారులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడంతో పాటు, వారికి నిత్యావసర సరుకులు, పండ్లు, స్వీట్లు మరియు 25 కిలోల బియ్యం బస్తాను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ ములుకల నాగేష్ మాట్లాడుతూ.. ఆడంబరాలకు, అనవసర ఖర్చులకు పోకుండా ఇలాంటి సేవా కార్యక్రమాల ద్వారా పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతృప్తిని ఇస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఇంట్లో జరిగే శుభకార్యాల సందర్భంగా పేద ప్రజలకు, అనాథ పిల్లలకు తోచిన సాయం అందించి ఆదర్శంగా నిలవాలని ఆయన సూచించారు. తమ కుమారుడి పుట్టినరోజున ఈ చిన్నారుల మధ్య గడపడం సంతోషంగా ఉందని నాగేష్ మానస దంపతులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, కుటుంబ సభ్యులు మరియు ఆశ్రమ సిబ్బంది పాల్గొని చిన్నారి శ్రీతన్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎస్సీ కాలనీలో తీరిన నీటి కష్టాలు

**ఉప సర్పంచ్ పాడి రమేష్ చొరవ**

**స్వచ్ఛంద దాత వెనగంటి మల్లారెడ్డి**

**ఆర్థిక సాయంతో సమస్య పరిష్కారం**

కాటారం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

గ్రామాల్లోని సామాన్య ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ప్రజా ప్రతినిధులు, దాతలు చేతులు కలిపితే అద్భుతమైన ఫలితాలు వస్తాయని మద్దులపల్లి ఉప సర్పంచ్ పాడి రమేష్ నిరూపించారు. గత కొంతకాలంగా స్థానిక ఎస్సీ కాలనీలో నెలకొన్న తీవ్రమైన మంచినీటి



సమస్యను ఆయన శాశ్వతంగా పరిష్కరించారు. ఎస్సీ కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న నీటి ఇబ్బందులను గమనించిన ఉప సర్పంచ్ పాడి రమేష్, ఈ విషయాన్ని దాత వెనగంటి మల్లారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. కాలనీ వాసుల కష్టాలను అర్థం చేసుకున్న మల్లారెడ్డి, మానవతా దృక్పథంతో స్పందించి సమస్య పరిష్కారానికి అవసరమైన ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ నిధులతో మరమ్మతులు వంటి పనులను పూర్తి చేసి నీటి సరఫరాను పునరుద్ధరించారు. నీటి సమస్య పరిష్కారం కావడంతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సమస్యను గుర్తించి వెంటనే స్పందించిన ఉప సర్పంచ్ రమేష్‌కు, ఆర్థికంగా అండగా నిలిచిన మల్లారెడ్డికి కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పాడి రమేష్‌తో పాటు పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, గ్రామస్తులు సుమన్, రాజయ్య, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## చిదినేపల్లిలో భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలు

**ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న సర్పంచ్ జగదీశ్వర్ రెడ్డి**

కాటారం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త



మండల పరిధిలోని చిదినేపల్లి గ్రామంలో గుడ్ ఫ్రైడే వేడుకలను క్రైస్తవ సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించుకున్నారు. లోక రక్షణ కోసం ఏసుక్రీస్తు ప్రాణత్యాగం చేసిన ఈ పవిత్ర దినాన్ని పురస్కరించుకుని స్థానిక చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు, ఆరాధన కార్యక్రమాలు జరిగాయి. ఈ వేడుకల్లో గ్రామ సర్పంచ్ బాల్నే జగదీశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, క్రైస్తవ సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానవాళి పాప విముక్తి కోసం, లోక కళ్యాణం కోసం ఏసుక్రీస్తు తన ప్రాణాలను బలిదానం చేశారని కొనియాడారు. క్రీస్తు చూపిన ప్రేమ, కరుణ, శాంతి మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని ఆయన ఆకాంక్షి  ంచారు. సమాజంలో కులమతాలకు అతీతంగా అందరూ సోదరభావంతో మెలగాలని, ఒకరికొకరు తోడ్పడుతూ గ్రామ అభివృద్ధికి సహకరించాలని జగదీశ్వర్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్లు, క్రైస్తవ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆధివారంపేటలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల ప్రాముఖ్యతపై అవగాహన

**75 గేదెలు, 45 గోజాతి పశువులకు టీకాలు వేసినట్లు వెల్లడి**

కాటారం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త



కాటారం మండలం ఆధివారం పేట గ్రామంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు, పశుపోషకులకు వ్యాధి నివారణ టీకాల ప్రాముఖ్యతను వివరించారు. ఆధివారంపేట సర్పంచ్ ఓడేటి రంజిత్ పశువుల తరలణకు సహకరించారు. రైతులకు సమాచారం అందించి, పశువులను త్వరగా విడవకుండా చూసారు. అందరూ టీకాలు వేయించుకోవాలని సూచించారు. డాక్టర్ రమేష్ మాట్లాడుతూ... గాలికుంటు అంటువ్యాధి పికార్నో వైరస్ వల్ల సోకుతుందని తెలిపారు. తెలంగాణలో ఓ , ఏ , ఏఎస్ఐఏ 1 రకాలు ప్రధానంగా వ్యాపిస్తాయన్నారు. మరణాలు తక్కువగా ఉన్నప్పటికీ, పాలు దిగుబడి, పునరుత్పత్తి సామర్థ్యం తగ్గుతాయని, సంకరజాతి పశువుల్లో తీవ్రత ఎక్కువగా ఉంటుందన్నారు. పాకలు శుభ్రంగా ఉంచడం, 4 నెలల వయస్సు దాటిన దూడలు, పెద్ద పశువులకు ఏడాదికి రెండుసార్లు (ప్రతి 6 నెలలకు ఒకసారి) టీకాలు వేయించాలన్నారు. వ్యాధి సోకితే పశువులను వేరుచేసి, పుండ్లను పొటాషియం పర్మాంగనేట్ ద్రావణంతో శుభ్రపరచి, నోటి పుండ్లకు బోరోగ్లిసరిన్ వాడాలని సూచించారు. ఈ సంవత్సరం ఉచిత టీకాల కార్యక్రమంలో పశువైద్య బృందాలు ప్రతి గ్రామాన్ని సందర్శిస్తున్నట్లు తెలిపారు . 3 నెలల వయస్సు దాటిన గేదె, ఆవు జాతి పశువులకు టీకాలు వేస్తారన్నారు. టీకా తర్వాత చెవిపోగు వేయించి, భారత్ పశుదాన్ యాప్ లో నమోదు చేయాలన్నారు. 75 గేదెలు, 45 గోజాతి పశువులకు టీకాలు వేసినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి డాక్టర్ జి.రమేష్, డాక్టర్ ధీరజ్, పశువైద్య సహాయకులు తుంగల రాజశేఖర్, సుల్తానాబేగం, పశుమిత్రలు నజీమా, గోపాలమిత్ర చిట్యాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రక్తదానంతోనే నిజమైన నివాళి

**శివాజీ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వంద మందికి పైగా రక్తదానం**

**కాటారం మండలంలో వెల్లువెత్తిన దాతృత్వం**

**రక్తదాన శిబిరానికి విశేష స్పందన...**

కాటారం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త



ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతిని పురస్కరించుకుని కాటారం మండల కేంద్రంలోని గారేపల్లి అయ్యప్ప ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. ఛత్రపతి శివాజీ మహారాజ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చారు. శివాజీ మహారాజ్ ఆశయాలకు అనుగుణంగా సమాజ సేవలో భాగంగా ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ శిబిరంలో కాటారం మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన పెద్దలు, ఉత్సాహవంతులైన యువకులు, వ్యాపారస్తులు, ప్రభుత్వ ఉద్యోగులు మరియు స్వచ్ఛంద సంస్థల సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సుమారు 100 మందికి పైగా రక్తదానం చేసి తమ ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. ఆపదలో ఉన్నవారి ప్రాణాలను కాపాడేందుకు రక్తదానం మించినది లేదని, శివాజీ మహారాజ్ వర్ధంతి రోజున ఇంతమంది యువత ముందుకు రావడం శుభపరిణామమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన దాతలకు, వైద్య సిబ్బందికి మరియు ప్రతి ఒక్కరికి కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పంతకాని సడవలి, కొట్టే సతీష్, శంకరయ్య, గంట దేవదాస్, మానేం రాజబాబు, సూర్యనారాయణ, మార్క రాము గౌడ్, సురేష్ రావు, రాజశేఖర్, అంజయ్య, మహేష్, పవిత్రం శ్రీనివాస్, జక్కు శ్రవణ్, సంజీవ్, మల్లిఖార్జున్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద మృతుని కుటుంబానికి బీఆర్ఎస్ నాయకుల భరోసా

**రమేష్ కుటుంబానికి నిత్యావసరాల పంపిణీ**

**బాధిత కుటుంబానికి అండగా**

**పలిమెల మండల బీఆర్ఎస్ నాయకత్వం**

పలిమెల, ఏప్రిల్ 3, ప్రభాతవార్త



మండలం సర్వాయిపేట గ్రామానికి చెందిన తిప్పనపల్లి రమేష్ ఇటీవలే కాటారం దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణిం చగా వారి కుటుంబాన్ని మండల బిఆర్ఎస్ అధ్యక్షులు ఆలం సత్య నారాయణ, మండలం యూత్ అధ్యక్షులు లంగారి రవీందర్ నాయకులు, కార్యకర్తలతో కలిసి మృతుని భార్య సమ్మక్కకు 50 కేజీలా బియ్యంతో తో పాటు నిత్యావసర సరుకులు అందించి మృతుని కుటుంబానికి భరోసాగా నిలిచారు. రమేష్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవం తున్ని కోరారు. ఆ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని అన్నారు. మండలం అధ్యక్షులు, యూత్ అధ్యక్షులుతో పాటు సర్వాయి పేట గ్రామశాఖ అధ్యక్షులు సప్పిడి మాంతయ్య, కల్గురి వెంకట్, లంగారి లక్ష్మయ్య, దుర్గం నల్లగొండ, కుమ్మరి మహేష్, తిప్పనపల్లి రవీందర్, సప్పిడి యేసయ్య, జనగాం రామ్మూర్తి, కల్గురి సాగర్, జనగాం సమ్మయ్య, తిప్పనపల్లి రాజు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే ఇంటింటికి సిపిఐ

**చండూరు,ఎప్రిల్3,ప్రభాతవార్త:**

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల,ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తూ,ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్‌పరం చేస్తూ ఆదాని అంబానీ లాంటి కార్పొరేట్ పెట్టుబడిదారులకు దోచి పెడుతున్నారని,బీజేపీ ప్రభుత్వంతో దేశానికి పెను ప్రమాదం పొంచి ఉందని సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి ఆరోపించారు.శుక్రవారం చండూరులోని సిపిఐ కార్యాలయం మాధగోని నరసింహ భవనంలో జరిగిన మునుగోడు నియోజకవర్గ స్థాయి జిల్లా కౌన్సిల్ సమావేశానికి సిపిఐ జాతీయ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి,సిపిఐ నల్గొండ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా పల్లా వెంకటరెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్లో అమిత్ షా సిపిఐపై,కమ్యూనిస్టుల పైన చేసినఆరోపణలు సరికావన్నారు. దేశంలో కమ్యూనిస్టులు లేకపోతే గలమెత్తి ప్రశ్నించే శక్తులు కనుమరుగవుతాయని అన్నారు.దేశంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను




ప్రశ్నిస్తున్నందున కమ్యూనిజన్ని,పోరాటం చేసే వాళ్లను విమర్శిస్తున్నారని అన్నారు. తెలంగాణలోని ప్రజా సమస్యల పరిష్కారానికే రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ కార్యక్రమాన్ని చేపట్టినట్లు అయన తెలిపారు.సమాజంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ పనిచేస్తుందని అలాంటి పార్టీకి ప్రజలే వెన్నుదన్నుగా నిలవాలని, వందేళ్ల ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తున్న సిపిఐ కి విరివిగా ఆర్థిక సహాయాన్ని అందించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు ఏప్రిల్ 1వ తేదీ నుంచి 10వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే ఇంటింటికి సిపిఐ సామూహిక నిధి,విరాళాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు.తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు.నల్లగొండ జిల్లా సమగ్ర అభివృద్ధికి చేపట్టిన ఎస్ఎల్‌బిసి,డిండి ఎత్తిపోతల పథకంను తక్షణమే పూర్తి చేయవలసిన అవసరం ఉందని అన్నారు.ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు ఏప్రిల్ ఒకటి నుండి పది వరకు ఇంటింటికి సిపిఐ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు సిపిఐ జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు ఆర్ అంజాచారి,గురిజా రామచంద్రం,బొల్గూరి నరసింహ,తీర్పారి వెంకటేశ్వర్లు,నల్పరాజు రామలింగయ్య,గిరి రామ,మండల పార్టీ కార్యదర్శులు నల్పరాజు సతీష్ కుమార్,చాపల శ్రీను,సుదనబోయిన రమేష్,బుర్ర శేఖర్, రమేష్,తిప్పర్తి రాములు,చలపతి,లాలు,బిక్షం రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# రా రైస్ ఇవ్వలేం..బాయిల్డ్ మాత్రమే ఇస్తామంటూ మిల్లర్ల పట్టు

**యాసంగి ధాన్యం సేకరణ పై తర్జనభర్జనలు**

**జిల్లాలో యాసంగి వరి సాగు 3.14 లక్షల ఎకరాల్లో**

**ధాన్యం సేకరణ 6.92 లక్షల మెట్రిక్ టన్నులు వస్తుందని అధికారుల అంచనాలు**

**క్షేత్రస్థాయిలో ప్రారంభం గాని ధాన్యం కొనుగోలు కేంద్రాలు**

**రైతుల భవితవ్యంపై తీవ్ర అనిశ్చితి**

**యాదాద్రి భువనగిరి, బ్యూరో ప్రభాతవార్త**

:యాదాద్రి భువనగిరి జిల్లాలో యాసంగి ధాన్యం సేకరణ వ్యవస్థ రోజురోజుకీ సంక్షోభంలోకి జారుతోంది. రా రైస్ సరఫరాను పూర్తిగా తిరస్కరిస్తూ మిల్లర్లు"బాయిల్డ్ మాత్రమే ఇస్తాం" అంటూ గట్టిగా నిలబడటంతో కొనుగోలు ప్రక్రియలో తీవ్రమైన అంతరాయం ఏర్పడింది. ఈ పరిణామం రైతుల్లో తీవ్ర ఆందోళనను రేకెత్తిస్తుండగా, అధికార యంత్రాంగం పరిస్థితిని అదుపులోకి తీసుకురావడంలో ఇబ్బందులు ఎదుర్కొంటోంది.ఈ యాసంగి సీజన్‌లో జిల్లాలో 3.14 లక్షల ఎకరాల్లో వరి సాగు జరగగా, సుమారు 6.92 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని అంచనా. ఇప్పటికే పలు మండలాల్లో కోతలు వేగంగా పూర్తవుతుండగా, ధాన్యం పెద్ద ఎత్తున మార్కెట్‌కు చేరుతోంది. అయితే కొనుగోలు కేంద్రాలు పూర్తిస్థాయిలో ప్రారంభం కాకపోవడంతో రైతులు తమ ధాన్యాన్ని ఎక్కడ విక్రయించాలో తెలియక ఇబ్బందులు పడుతున్నారు. మిల్లర్ల వైఖరి ఈ సంక్షోభానికి ప్రధాన కారణంగా మారింది. యాసంగి ధాన్యంలో తేమ శాతం ఎక్కువగా ఉండటం వల్ల రా రైస్‌గా మార్చితే నాణ్యత తగ్గుతుందని, అవుట్‌టర్న్ తక్కువగా రావడంతో నష్టాలు వస్తాయని మిల్లర్లు వాదిస్తున్నారు. మిల్లింగ్ ఖర్చులు పెరగడం, నిల్వ సమస్యలు, మార్కెట్‌లో డిమాండ్ తక్కువగా ఉండటం వంటి అంశాలను కూడా వారు ప్రస్తావిస్తున్నారు. దీంతో బాయిల్డ్ రైస్ తయారీకే పరిమితం అవుతామని స్పష్టం చేస్తున్నారు. ప్రభుత్వం మాత్రం రేషన్ పంపిణీ అవసరాలు, కేంద్రానికి ఇవ్వాల్సిన బియ్యం కోటాలను దృష్టిలో ఉంచుకుని రా రైస్ సరఫరాపై ఒత్తిడి తెస్తోంది. ఈ నేపథ్యంలో మిల్లర్లు – అధికారులు మధ్య విభేదాలు మరింత ముదురుతున్నాయి. ఈ ప్రతిష్టంభన కారణంగా ధాన్యం సేకరణ ప్రక్రియ ముందుకు సాగడంలో తీవ్ర ఆటంకాలు ఏర్పడుతున్నాయి.తొలగని ప్రతిష్టంభనా..క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు రోజురోజుకీ పెరుగుతున్నాయి. కొనుగోలు కేంద్రాలు ఆలస్యంగా ప్రారంభమవడం వల్ల రైతులు తమ ధాన్యాన్ని ఇళ్ల వద్ద, పొలాల దగ్గర, రహదారుల పక్కన నిల్వ చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎండలో నిల్వ చేయడం వల్ల తేమ శాతం మార్పులు, గింజలు పగలడం వంటి సమస్యలు తలెత్తి నాణ్యత దెబ్బతినే ప్రమాదం ఉంది. కొనుగోలు ఆలస్యం రైతులపై ఆర్థిక ఒత్తిడిని మరింత పెంచుతోంది. ఇప్పటికే అప్పులు తీసుకుని సాగు చేసిన రైతులు ధాన్యం అమ్మకాలు ఆలస్యం కావడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొత్త పంటకు పెట్టుబడులు సమకూర్చుకోవడం కూడా కష్టంగా మారుతోంది. దీంతో కొందరు రైతులు దళారుల చేతిలో తక్కువ ధరలకు ధాన్యం అమ్మే పరిస్థితులు కనిపిస్తున్నాయి. మార్కెట్ పరిస్థితులు కూడా రైతులకు అనుకూలంగా లేవు. ధాన్యం పెద్ద ఎత్తున మార్కెట్‌కు రావడం వల్ల ధరలు పడిపోవచ్చనే భయం నెలకొంది. ప్రభుత్వం కొనుగోలు ఆలస్యం చేస్తే ధరలు మరింత క్షీణించే అవకాశాలు ఉన్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక గోదాముల కొరత సమస్య సేకరణపై మరింత ప్రభావం చూపుతోంది. గత సీజన్ బియ్యం నిల్వలు ఇంకా పూర్తిగా ఖాళీ కాకపోవడంతో కొత్తగా సేకరించే ధాన్యాన్ని నిల్వ చేయడానికి సరిపడా స్థలం లేకపోవడం కొనుగోలు ప్రక్రియను మందగింపజేస్తోంది. సమస్యను చక్క దిద్దే పనిలో నిమగ్నమైన అధికారులు.... జిల్లా అధికార యంత్రాంగం పరిస్థితిని చక్కదిద్దేందుకు చర్యలు చేపడుతున్నట్లు సమాచారం. మిల్లర్లతో అత్యవసర చర్చలు నిర్వహించి రా రైస్ సరఫరాపై రాజీకి రావాలని ప్రయత్నాలు జరుగుతున్నాయి. కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి ధాన్యం సేకరణను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. అయితే మిల్లర్లు తమ వైఖరిని మార్చకపోతే ఈ సంక్షోభం మరింత తీవ్ర రూపం దాల్చే అవకాశం ఉంది. యాసంగి సీజన్‌లో భారీగా ఉత్పత్తి అయిన ధాన్యం సకాలంలో కొనుగోలు కాకపోతే జిల్లాలో వేలాది మంది రైతులు తీవ్ర నష్టాలు చవిచూడాల్సి వస్తుందని వ్యవసాయ వర్గాలు హెచ్చరిస్తున్నాయి. రైతుల చెమటతో పండించిన పంటకు సరైన ధర దక్కేలా తక్షణమే స్పష్టమైన విధానంతో ముందుకు రావాలని, కొనుగోలు వ్యవస్థను పారదర్శకంగా నిర్వహించాలని రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. లేదంటే యాసంగి ధాన్యం సేకరణ సంక్షోభం జిల్లాలో మరింత పెద్ద సమస్యగా మారే ప్రమాదం ఉందని స్పష్టంగా కనిపిస్తోంది.

# స్నేహితుడి కుటుంబానికి అండగా....

**కొండమల్లేపల్లి,ఎప్రిల్3,ప్రభాతవార్త:**

గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన ఎస్.కే.చాంద్ పాషా ఫిబ్రవరి నెల 24 తేదీన గ్రామంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు.మృతునికి భార్య,చిన్నపిల్లలు ఉన్నారు.వారిదిపేద కుటుంబం కావడంతో స్నేహితుడి కుటుంబం వీధి బారిన పడకుండా తనతో కలిసి పదవ తరగతివరకు చదువుకున్న కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2008-09 బ్యాచ్ స్నేహితులు తమ వంతు సహాయంగా స్నేహితుడి కుటుంబాన్ని ఆదుకునేందుకు ముందుకు వచ్చారు.స్నేహితులందరూ కలిసి 35వేల రూపాయలను జమ చేసుకొని శుక్రవారం గుమ్మడవెల్లి గ్రామంలో స్నేహితుడి



నివాసంలో అతని భార్య రెహనాకు నగదును అందజేసి పెద్ద మనసు చాటుకున్నారు.చాంద్ పాషా మృతి చెందడం బాధాకరమని వారి కుటుంబానికి ఏ ఆపద వచ్చినా మున్ముందు వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.నగదును అందజేసిన వారిలో స్నేహితులు బోడ మహేష్, పంగ మల్లేష్,జక్కల శంకర్,కొండమీది రామాంజనేయులు,షేక్ అక్బర్ తదితరులున్నారు.

# విగ్రహాల ఆవిష్కరణకు ఆహ్వానం

**రాజాపేట ఏప్రిల్ 3 ప్రభాతవార్త**



రాజాపేట గ్రామంలోని నవభారత్ కాలనీలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమం ఏప్రిల్ 05, ఆదివారం న ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ని ఆహ్వానించేందుకు నవభారత్ కాలనీ పెద్దలు, యువకులు కలిసి ఆయనను మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సన్మానించారు. మందకృష్ణ మాదిగ ఆహ్వానాన్ని సానుకూలంగా స్వీకరించి కార్యక్రమానికి హాజరవుతానని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, నాయకులు మరియు యువత పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నవభారత్ యువజన సంఘం సభ్యులు కోరారు.

# స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కుంభం



**యాదగిరిగుట్ట ఏప్రిల్ 03, (ప్రభాత వార్త ):**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నర్సిం హ స్వామి వారిని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమర్ రెడ్డి కుటుంబ సమేతం గా దర్శించుకు న్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆల య అర్చకులు పూలమాలతో స్వాగతం పలికారు. అనం తరం ఆయన కు ఆలయ అర్చకులు గర్భాలయం లోని స్వామి అమ్మవార్ల కు ఆయన ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం కుటుంబ సమే తంగా వచ్చిన ఆయన కు ఆలయ అర్చకులు, వేద పండితులు వేదమం త్రాలతో వేదాశీర్వచన చేశారు. తరు వాత ఆయనకు స్వామి వారి లడ్డు ప్రసాదం ఆలయ ఈఓ భవాని శంకర్ అందజేశారు. ఈ కార్యక్రమం లో ఆలయ ప్రధాన అర్చకులు కాండూరి వెంకటాచా ర్యులు, సురేంద్ర చార్యులు, శ్రీనాథచా ర్యులు, శ్రీధరా చార్యులు, అధికారు లు సురేందర్ రెడ్డి, సీతారా మాచార్యులు, పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలలో ఉచిత విద్యా సకల సౌకర్యాలు




**ి మోటకొండూర్, ఏప్రిల్ 03, ప్రభాతవార్త:**

ప్రభుత్వ పాఠశాలలలో ఉచిత విద్యా సకల సౌకర్యాలు తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తుందని మండల విద్యాశాఖ అధికారి కేతిరెడ్డి రఘురాంరెడ్డి అన్నారు. బడిబాట లో మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్స రం ప్రభుత్వ పాఠశాలలో ఇరవై ఒక్క వస్తు వులతో కిట్టును విద్యార్థులకు అంద జేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల ప్రవేశాలు పెంచేందుకు విద్యార్థుల తల్లి దండ్రులతో మాట్లడి వారిని పాఠ శాలకు వచ్చేలా ప్రో త్స హించడమే బడి బాట కార్యక్రమం ముఖ్య ఉద్దేశ మని అన్నారు.మండల పరిధిలోని ఆరెగూడెం గ్రామంలో సర్పంచ్ పేర బోయిన దివ్య మకర జ్యోతి కార్తీక్ శుక్రవారం బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను బోధి స్తున్నందున ప్రతి తల్లి దండ్రులు తమ యొక్క పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో కలకోట రాజగోపాల్, గండమల్ల విశ్వరూపం, కట్కూరి రమేష్, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సతి పదవి... పతి పెత్తనం

( పరకాల ప్రభాతవార్త )

పదవి మాత్రమే ఆమెది.. పనులు చక్కబెట్టేది పెనిమిటే.. స్థానిక సంస్థల నుంచి అసెంబ్లీ, పార్లమెంట్ వరకూ దాదాపు ఎక్కడైనా ఇదే ఒరవడి. చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లపై దేశమంతటా చర్చ సాగుతున్న నేపథ్యంలో మహిళా సాధికారత దిశగా అడుగులు పడుతున్నాయనుకుంటే కౌన్సిలర్ల భర్తలు నీడలా వెంటాడుతున్నారు. పరకాల మున్సిపాలిటీలో అధికారిక సమావేశాలలో భర్తలే ముందుంటున్నారు. భర్త చాటు కౌన్సిలర్లను అధికారులే గుర్తుపట్టలేని పరిస్థితి. అధికారిక కార్యక్రమాలకు కౌన్సిలర్ల భర్తలకు అనుమతి లేదని ఆదేశాలు జారీ చేసినా అవి ఆచరణకు నోచుకోవడం లేదు. షాడో కౌన్సిలర్ల కనుసన్నల్లోనే కార్యక్రమాలు సాగుతుండటం పట్ల పలువురు మహిళా నేతలు మండిపడుతున్నారు.

**సతులతో పాటు పతులు కూడా...**

**అధికారిక కార్యక్రమాల్లో ప్రత్యక్షం..**

మహిళా ప్రజా ప్రతినిధులతో పాటు వారి భర్తలను అధికారిక కార్యక్రమాలకు ఆహ్వానిస్తుండడం చర్చకు దారి తీస్తోంది. ప్రజా పాలన... ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వార్డు సభల్లో కౌన్సిలర్లు గా గెలిచిన మహిళా ప్రతినిధులతో పాటు వారి భర్తలు కనిపించడం విశేషం.

**పేరుతో పాటు...**

ప్రజా ప్రతినిధిగా గెలిచిన భార్య పేరుతో పాటు భర్త పేరును శిలాఫలకాలపై చెక్కించే ఆనవాయితీ కొన్నిచోట్ల సాగుతోంది. అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనే ప్రజా ప్రతినిధులు తమ ప్రసంగంలో మహిళా ప్రజా ప్రతినిధితో పాటు వారి భర్తల పేర్లను పలుకుతుంటారు. పరకాల పురపాలక సంఘంలో మాత్రం అర్ధాంగులతో పాటు వారి భర్తలకు కూడా ప్రత్యేక స్థానాలు కల్పించడం విస్మయానికి గురి చేస్తోంది. ప్రభుత్వ అధికారులు భార్యలతో పాటు భర్తలకు వేదికలపై అవకాశం కల్పించేందుకు మీనామేషాలు లెక్కించేవారు. కానీ ఇప్పుడు మాత్రం ఈ పద్ధతి ప్రొటోకాల్ లో భాగమే అన్నట్టుగా మారిపోయింది.

**వార్డు సభల్లో...**

పరకాల పురపాలక సంఘం పరిధిలో మహిళా ప్రజా ప్రతినిధులు ప్రాతినిథ్యం వహిస్తున్న ప్రతి వార్డు సభలోనూ వారి భర్తలను వేదికలపైకి ఆహ్వానించినట్టుగా విమర్శలు వస్తున్నాయి. ఓ వార్డులో లో అయితే మునిసిపల్ చైర్మన్,కమిషన్ కూడా వార్డు సభకు హాజరు కాగా అక్కడ కూడా కౌన్సిలర్ భర్త వేదికపై కనిపించారు. దాదాపు ప్రతి వార్డు సభలోనూ ఇదే సాంప్రదాయాన్ని కొనసాగించారు. బీఆర్ఎస్ హయాంలో అభ్యంతరాలు వ్యక్తం కాగా ఈసారి మాత్రం ఇది కామన్ అన్నట్టుగా మాత్రం మారిపోయినట్టుగా కనిపిస్తోంది.

# కనిపించని చలివేంద్రాలు

**బస్టాండ్ లో తాగునీరు దొరకని వైనం**

**పట్టించుకోని అధికారులు,ప్రజాప్రతినిధులు**



( పరకాల ప్రభాతవార్త ) సూర్యుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. భానుడు నిప్పులు చెరుగుతుండటంతో పరకాల పట్టణ ప్రజలు అల్లాడిపోతున్నారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో జనం విలవిల్లాడుతున్నా, ప్రజల దాహార్తిని తీర్చాల్సిన మున్సిపల్ యంత్రాంగం మాత్రం మొద్దునిద్ర పోతోంది. ప్రతి ఏటా వేసవి కాలం ప్రారంభంలోనే ఏర్పాటు చేయాల్సిన చలివేంద్రాల ఊసే ఎత్తకపోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గతంలో వేసవి కాలం రాగానే మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని కీలక ప్రాంతాల్లో చలివేంద్రాలను ఏర్పాటు చేసేవారు. ముఖ్యంగా బస్టాండ్ ఆవరణ, అంబేద్కర్ సెంటర్ , మున్సిపల్ కార్యాలయం ఎదుట రద్దీ ప్రాంతాల్లో కుండలతో నీటి సౌకర్యం కల్పించేవారు. దీనివల్ల సుదూర ప్రాంతాల నుండి వచ్చే ప్రయాణికులు, నిరుపేద కూలీలు, చిరు వ్యాపారులు తమ దాహాన్ని తీర్చుకునేవారు. కానీ, ప్రస్తుత పాలకవర్గం బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రజా సౌకర్యాలను గాలికొదిలేసిందని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. పేదలు బయట వాటర్ బాటిళ్ల ధరలు సామాన్యులకు భారంగా మారాయి. ఎండలో తిరిగే పేదలు, సామాన్యులు నీటిని కొనుక్కోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు ఏసీ గదులకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలోకి వచ్చి పరిస్థితులను చూడాలని స్థానికులు కోరుతున్నారు. ఎండలు ముదురుతున్నా అధికారులు కనీసం స్పందించకపోవడం దారుణమని,వెంటనే ప్రధాన కూడళ్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని పరకాల పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రభుత్వంపై వస్తున్న ఆదరణను ఓర్వలేకే విమర్శలు

**14 వ వార్డు మాజీ కౌన్సిలర్ మార్క ఉమాదేవి**

**పరకాల ఏప్రిల్ 3 (ప్రభాత వార్త )** ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు చూసి ఓర్వలేకే ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని పరకాల పురపాలక సంఘం 14 వ వార్డు మాజీ కౌన్సిలర్ మార్క ఉమాదేవి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.మిగులు రాష్ట్రంగా వున్న తెలంగాణని గత పదేళ్లలో అప్పుల పాలు చేసి 10 సంవత్సరాలు అధికారంలో వుండి దళిత ముఖ్యమంత్రి, దళితులకు మూడెకరాల భూమి, ఇంటికో ఉద్యోగం ఇస్తా అని మోసం చేసిన బిఆర్ఎస్ నాయకులు 100 ఎలకలు తిన్న పిల్లి తీర్థయాత్ర చేసినట్టు ప్రజా ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందిస్తున్న ప్రజా సంక్షేమాన్ని ఓర్వలేకే దుష్ప్రచారం చేస్తున్నారన్నారు.ప్రజా ఆశీర్వాదంతో ఏర్పడిన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుతూ ఒక్కో పథకాన్ని అమలు చేస్తూ అన్ని సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా అందరికి అందిస్తూ,ప్రతిపక్ష నాయకులు కూడా ప్రభుత్వ పథకాల ద్వారా అందిస్తున్నామన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పేరిట ప్రభుత్వం 99 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించి అమలు చేస్తుందని అన్నారు. 99 రోజుల స్పెషల్ ప్రోగ్రాం క్రింద పారిశుధ్య నిర్వహణ, పెండింగ్ ఫైల్స్ పరిష్కారం, వైద్యశాఖ పరిధిలో ప్రత్యేక కార్యక్రమాలు, రోడ్డు భద్రత పై అవగాహన, వ్యవసాయం, మహిళా సంక్షేమం వంటి వివిధ రంగాలపై ప్రత్యేక కార్యక్రమాలు ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, ఆ ఇంటికి విద్యుత్ వెలుగులు వచ్చాయని గుర్తు చేశారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ , 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500 గ్యాస్ సిలిండర్ ,మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని తెలిపారు.

# వరంగల్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో వెలుగులోకి వచ్చిన అవినీతి వ్యవహారం

**రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.**

**హన్మకొండ బ్యూరో. ఏప్రిల్ 3. ప్రభాత వార్త.** అవినీతి నిరోధక శాఖ అధికారులు గురువారం ఆకస్మికంగా నిర్వహించిన తనిఖీల్లో సంచలన విషయాలు బయటపడ్డాయి. కార్యాలయంలో జరుగుతున్న అక్రమ లావాదేవీలు, అనధికారిక వ్యక్తులతో సబ్ రిజిస్ట్రార్లు కొనసాగిస్తున్న సంబంధాలు ఈ దాడుల్లో బట్టబయలయ్యాయి. సబ్ రిజిస్ట్రార్లుగా పనిచేస్తున్న జమాల్పూర్ రామ్ నర్సింహారావు, దేవులూరి ఆనంద్ తమ అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ కార్యాలయంలో ఇద్దరు వ్యక్తులను అనధికారికంగా డాక్యుమెంట్ రైటర్లుగా నియమించుకున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ వ్యక్తులు అధికారులతో కలిసి రిజిస్ట్రేషన్ల పేరుతో భారీగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు దర్యాప్తులో తేలింది.తనిఖీల్లో మరో కీలక అంశం వెలుగులోకి వచ్చింది. కార్యాలయంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తిగా తమ నియంత్రణలోకి తీసుకున్న ఈ అనధికారిక రైటర్లు పంపిన పత్రాలకే ప్రాధాన్యత ఇస్తూ సబ్ రిజిస్ట్రార్లు పని చేస్తున్నట్లు వెల్లడైంది. మిగతా ప్రజల పత్రాలు పట్టించుకోకుండా ఆలస్యం చేస్తూ ఇబ్బందులకు గురిచేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో అధికారులు కార్యాలయంలో పెండింగ్లో ఉన్న సుమారు 70 డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. అంతేకాకుండా సబ్ రిజిస్ట్రార్లు, డాక్యుమెంట్ రైటర్ల మధ్య జరిగిన ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన వివరాలు వాట్సాప్ చాట్ల రూపంలో బయటపడ్డాయి. గత ఏడాది కాలంలోనే ఈ అక్రమ వ్యవహారాల ద్వారా సుమారు రూ.42 లక్షలు లంచాల రూపంలో వసూలు చేసినట్లు ఏసీబీ అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు.కార్యాలయంలో సోదాలు ముగిసిన తర్వాత ఏసీబీ బృందాలు ఇద్దరు అధికారుల నివాసాలపై కూడా ఏకకాలంలో దాడులు నిర్వహించాయి. ఈ తనిఖీల్లో లక్షలాది రూపాయల నగదు, అనుమానాస్పద ఆస్తులకు సంబంధించిన పత్రాలు బయటపడటం సంచలనం రేపింది. అయితే అత్యంత షాకింగ్ అంశం ఏమిటంటే.. ఒక అధికారి ఇంట్లోనే 200కు పైగా ప్రభుత్వానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలు లభించడం. సాధారణంగా కార్యాలయంలో ఉండాల్సిన ఈ ముఖ్యమైన పత్రాలు వ్యక్తిగత ఇళ్లలో ఎందుకు ఉన్నాయనే అంశంపై అధికారులు తీవ్రంగా అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది.ప్రభుత్వ నిబంధనలను పూర్తిగా విస్మరించి, ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడిన ఈ ఇద్దరు సబ్ రిజిస్ట్రార్లపై ఏసీబీ కేసులు నమోదు చేసింది. ప్రస్తుతం స్వాధీనం చేసుకున్న నగదు, డాక్యుమెంట్లు, డిజిటల్ ఆధారాలను అధికారులు విశ్లేషిస్తున్నారు. ఈ కేసులో మరిన్ని సంచలన విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశముందని భావిస్తున్నారు. పూర్తి స్థాయి దర్యాప్తు అనంతరం మరిన్ని వివరాలు బయటపడనున్నాయి.

## ములుగు వార్త

# భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలు శిలువతో ర్యాలీలు

**చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు**



**పరకాల ఏప్రిల్ 3 (ప్రభాతవార్త )** పరకాల పట్టణంలోని సీఎస్ఐ చర్చిలో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. క్రైస్తవులు క్రీస్తు మరణాన్ని స్మరించుకుంటూ 40 రోజులుగా అనేకమంది చేస్తున్న ఉపవాస దీక్షలు గురువారంతో ముగిశాయి. శుక్రవారం ఉదయం నుంచి క్రీస్తు మరణాన్ని గుర్తు చేసుకుంటూ చర్చిలో ప్రార్థనలతో గంటలు మోగించారు.యేసుక్రీస్తు సిలువ మరణాన్ని స్మరించుకుంటూ క్రైస్తవ భక్తులు పట్టణ వీధుల్లో సిలువ యాత్ర నిర్వహించారు.ఈ సందర్భం గా సీఎస్ఐ చర్చి పాస్టర్ రెవరెండ్ బాలరాజు మాట్లాడుతూ...మానవాళి కోసం ఏసుప్రభు చేసిన కృషి,త్యాగాలను క్రైస్తవ సోదరులకు వివరించారు. క్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలు క్రైస్తవ మార్గంలో నడుస్తున్న వారికి ఎన్నో ఆధ్యాత్మిక సత్యాలను నేర్పిస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ సత్య మార్గాన్ని అలవర్చుకోవలన్నారు. తల్లిదండ్రుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. మనిషి చనిపోయేంతవరకు ఏసుప్రభువు బోధనలను స్మరించుకుంటూ సమాజానికి, ప్రజలకు ఎలా ఉపయోగకరంగా ఉండాలో తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ రాష్ట్ర ఎస్సీ విభాగం వైస్ చైర్మన్ డాక్టర్. మడికొండ శ్రీను, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు , మాజీ కౌన్సిలర్ మడికొండ. సంపత్ కుమార్, సిస్టర్ మెరీన్, బొచ్చు. జాన్సన్, చంద్రశేఖర్, కిషన్, అరికెళ్ల దశరథం, నాగెల్లి సుగుణ, యువతి, యువకులు, సంఘస్తులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు

# బ్రాహ్మణపల్లి బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా బండి మధు గౌడ్

**బీబీనగర్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:**



మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా బండి మధు గౌడ్, ప్రధాన కార్యదర్శిగా కొలను భాస్కర్ రెడ్డి లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొలను వాణి కృష్ణారెడ్డి, ఉప సర్పంచ్ అందె యాదగిరి, మాజీ ఉపసర్పంచ్ మంత్రి బాలరాజు, భువనగిరి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సురకంటి సుధాకర్ రెడ్డి, పిఏసిఎస్ మాజీ డైరెక్టర్ సురకంటి బాల్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పెరుమాండ్ల అమరేందర్, వార్డు సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు కొలను కొండల్ రెడ్డి, వల్లపు బాలయ్య పాల్గొన్నారు.

# తస్మాత్ జాగ్రత్త..

## వేసవి సెలవుల్లో పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలి

### మూఢనమ్మకాలను వీడాలి.

### యువత గంజాయి కి బానిస కావొద్దు .

**ఎస్సై చల్ల రాజు**



**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::** విద్యార్థులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చేస్తున్న వేసవి సెలవులు రానే వచ్చేస్తున్నాయి. వార్షిక పరీక్షలు దగ్గర పడుదుతుండటంతో స్కూళ్లకు సెలవు ప్రకటించే అవకాశాలు ఉండడంతో విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు వహించాలని వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు సూచించారు. శుక్రవారం వెంకటాపూర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎండ తీవ్రత అధికంగా ఉండటంతో దాదాపు నెలన్నర పాటు పిల్లలకు సెలవులు ఉంటాయి, కనుక పిల్లలు ఊర్ల బాట పడతారని అమ్మమ్మ వాళ్లింటికి లేదా బంధువుల ఇళ్లకు వెళ్లిన సందర్భంలో వేసవి తాపాన్ని తీర్చుకునేందుకు బావులు, చెరువుల వద్దకు వెళ్తుంటారని ఎస్ఐ పేర్కొన్నారు. సరదాగా అక్కడ ఈత కొడుతూ ఎండ బారి నుంచి ఉపశమనం పొందడానికి బావులు, చెరువుల వద్దకు పిల్లలు వెళ్లినప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. లేకపోతే సరదా ఆటలో కూడా ప్రమాదం పొంచి ఉండే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, ఈతరాని పిల్లలు ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్న కూడా నీటి మునిగిపోయే ప్రమాదం ఉంటుందని అన్నారు. ఇలాంటి వారిని పెద్దలు ఎప్పటికప్పుడు కనిపెడుతూ ఉండాలనీ ఒకవేళ చెరువుల వద్దకు వెళ్లి ఈత కొట్టాలని పిల్లలు పట్టుబడితే వారిని ఒక్కరినే పంపించవకుండా పెద్దవారు కూడా వారి వెంట వెళ్లి జాగ్రత్తగా చూసుకోవలనీ సూచించారు. పిల్లల సరదా కుటుంబాల్లో విషాదాన్ని నింపకుండా జాగ్రత్తలు తీసుకోవడం మంచిదన్నారు. డ్రగ్స్ వంటి వాటి పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, అలాంటి విక్రయాలు, సేవించే వారికి దూరంగా ఉండాలన్నారు. క్రమశిక్షణతో విద్యలో రాణిస్తూ విజ్ఞానాన్ని సంపాదించే దుకు కృషి చేయాలని అదే ఉన్నతమైన స్థానంలో నిల బెడుతుందన్నారు. వ్యక్తిగత, సామాజిక ప్రగతికి అడ్డంకి, శాస్త్రీయ దృక్పథానికి విరుద్ధం. చేతబడి, దెయ్యాలు, జ్యోతిష్యం వంటి గుడ్డి నమ్మకాలను విడనాడి, ప్రతి విషయాన్ని హేతుబద్ధంగా ఆలోచించాలి. ఆరోగ్య సమస్యలకు వైద్యులను సంప్రదించాలి, నరదృష్టి, క్షుద్రపూజలు వంటి మూఢాచారాలను పాటించకూడదన్నారు.

ఏటూరునాగారం వార్త

# పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికి సర్పంచ్ విరాళం

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::**



మండల కేంద్రంలోని ముదిరాజ్ ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికి గ్రామ సర్పంచ్ మామిడిశెట్టి సుగుణ స్వామి విరాళం అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రూ.40,116 ను గుడి నిర్మాణ నిధికి సమర్పించారు. పెద్దమ్మ తల్లి ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఉండాలని, గ్రామం అభివృద్ధి చెందాలని వారు ఆకాంక్షించారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం పెంపొందించేందుకు ఈ గుడి నిర్మాణం ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని గ్రామస్తులు అభినందిస్తూ, గుడి నిర్మాణం త్వరితగతిన పూర్తవాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు కోటి, ఉప సర్పంచ్ అన్నవేన రాజు, మత్స్య శాఖ చైర్మెన్ ఐలయ్య, ఉప అధ్యక్షలు సాంబయ్య, ముదిరాజ్ పెద్దమనుషులు సొప్పరి సారయ్య, మెట్టు సురేష్, నూనె నరేష్, పోల్ సుధాకర్, అలువాల చిన్న ఐలయ్య, అన్నవేన సారంగం, శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఉద్యమకారులను విస్మరించడం భావ్యం కాదు

**మురహరి బిక్షపతి జిల్లా ఉద్యమకారుల సంఘం అధ్యక్షులు**

**గోవిందరావుపేట ప్రభాతవార్త.** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమ కారులను విస్మరించడం భావ్యం కాదని జిల్లా ఉద్యమకారుల సంఘం అధ్యక్షులు మురారి బిక్షపతి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ ఆధ్వర్యంలో ఆనాటి ఉద్యమం పాల్గొన్న వారితో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు తమ ఉద్యమ అనుభవాలను చర్చించడం, ప్రత్యేక రాష్ట్రము కోసం చేసిన త్యాగాలను స్మరించుకున్నారు.. ఉద్యమకారుల అకాంక్ష తొందరగా నెరవేరాలని, వారికి గుర్తింపు ఇచ్చి తగిన గౌరవం కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు మురహరి బిక్షపతి మాట్లాడుతూ ఉద్యమకారులు ఎవరైనా వారు తగిన గౌరవం సమాజం లో పొందడానికి అర్హులే అని, వారిని ప్రభుత్వాలు విస్మరించడం బావ్యం కాదని, ఈ



ప్రభుత్వం ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని కోరారు..ఈ కార్యక్రమం లో సీనియర్ ఉద్యమకారులు రేండ్ల సంతోష్, తెల్ల హరి ప్రసాద్, ఇరుగు పైడి, యాస పూలమ్మ, బత్తిని వెంకట్, శ్యామ్ సుందర్, బుర్రి సతీష్, యాస కళావతి, సమ్మక్క, కరుణాకర్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు..

# అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::**

మండలంలోని పాలంపేట గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు గ్రామంలోని అంబేద్కర్ యువత ఆధ్వర్యంలో శుక్రవారం శంకుస్థాపన చేశారు. పాలంపేట బస్టాండ్ సెంటర్ వద్ద విగ్రహ ప్రతిష్టాపన చేస్తున్నట్లు అంబేద్కర్ యూత్ సభ్యులు పుల్యాల రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, అంబేద్కర్ యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అతిధి ఆశ్రమంలో సిరత్ కపూర్ జన్మదిన వేడుకలు..

**నడికూడ,ఏప్రిల్ 03(ప్రభత వార్త):**



హన్మకొండ జిల్లా గుండ్ల సింగారం అతిధి ఆశ్రమంలో హీరోయిన్ సిరత్ కపూర్ పుట్టినరోజు వేడుకలు జరిపిన అభిమానులు. ఈ సందర్భంగా నడికూడ మండలం కౌకొండ గ్రామానికి చెందిన మేకల వినోద్ చుక్క సతీష్ లు కలిసి అనాథలకు పళ్ళు పంపిణీతో పాటు అనాథ పిల్లలకు భోజన సౌకర్యం ఏర్పాటు చేశారు. సిరత్ కపూర్ అభిమానులు మాట్లాడుతూ ఆశ్రమంలో ఉన్న అనాథ పిల్లలకు సహాయం ఉన్న చోట ఆదుకోవడానికి శరత్ కపూర్ అభిమానులం ముందుంటారని అన్నారు. మా శక్తి మేరకు కార్యక్రమాలను చేశామని అన్నారు

# టేకులగూడెం లో ఘనంగా గుడ్ ఫ్రైడే

**ఏప్రిల్ 03(ప్రభాతవార్త) కాజీపేట్ మండల్**



కాజీపేట మండలం టేకులగూడెం గ్రామంలోని పూర్వ వీధుల్లో శ్లీవామార్గాన్ని ఏసు మరణాన్ని వివరిస్తూ ఏసుక్రీస్తు వేషధారణలో సింగారపు, కృష్ణ, ఫాదర్, చర్చి పంతులు,మాతంగి. దాస్, కదిరే.జాన్, మాతంగి.పౌలు, మాచర్ల.వెంకటస్వామి,మంద.జీవన్,మాతంగి కుమారస్వామి, మాచర్ల.రజనీకాంత్, సంఘ పెద్దలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఏసుక్రీస్తు మరణాన్ని జ్ఞావకం చేసుకుంటూ శ్లీవామార్గాన్ని టేకులగూడెం లోని గ్రామంలోని పూర్వవీధుల్లో ప్రదర్శించారు. గుడ్ ఫ్రైడే అనేది క్రైస్తవులు యేసుక్రీస్తు సిలువ మరణాన్ని స్మరించుకునే అత్యంత పవిత్రమైన,విషాదకరమైన రోజు.ఇది ఈస్టర్ ఆదివారానికి ముందు వచ్చే శుక్రవారం, యేసు మానవాళి పాపాల కోసం చేసిన త్యాగానికి, ప్రేమకు ప్రతీకగా ఉపవాసాలు, ప్రత్యేక ప్రార్థనలతో ఆచరిస్తారు.గుడ్ ఫ్రైడే గురించి యెరూషలేములోని కల్వరి (గొల్గొతా)కొండపై యేసుక్రీస్తును సిలువ వేసి చంపిన రోజు ఇది.తన ప్రాణాలను అర్పించడం ద్వారా మానవాళి పాపాలకు పరిహారం చెల్లించారని క్రైస్తవుల విశ్వాసం. చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు,నిశ్శబ్ద ప్రదర్శనలు, ఉపవాసం, బైబిల్ పఠనం వంటివి నిర్వహిస్తారు.యేసు మరణం మానవాళికి రక్ష ణతీసుకువచ్చినకిమంచిళి పరిణామం కాబట్టి, దీనినిఖిగుడ్ ఫ్రైడేఖి అని పిలుస్తారు.ఇది శోకం యొక్క రోజు అయినప్పటికీ, పునరుత్థానానికి ముందు వచ్చే త్యాగపూరిత రోజేంది.ఈ రోజును హోలీ ఫ్రైడే, గ్రేట్ ఫ్రైడే, లేదా బ్లాక్ ఫ్రైడే అని కూడా పిలుస్తారు.ఈకార్యక్రమంలో అన్ని మతాల గ్రామ మహిళలు యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ డ్రగ్గిస్ట్ అండ్ కెమిస్ట్రీ అసోసియేషన్ స్టేట్ జాయింట్ సెక్రటరీగా వెంకటాపురం వాసి.

**వెంకటాపురం అర్బన్ ప్రభాతవార్త:** ములుగు జిల్లా మెడికల్ యూనియన్




జిల్లా ప్రధాన కార్యదర్శి అయిన వెంకటాపురం మండలానికి చెందిన సీనియర్ కెమిస్ట్రీ సత్య దేవా మెడికల్ యజమాని అయినా బచ్చు పూర్ణచంద్రరావును తెలంగాణ డ్రగ్గిస్ట్ అండ్ కెమిస్ట్ అసోసియేషన్ స్టేట్ జాయింట్ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు మొన్న జరిగిన తెలంగాణ డ్రగ్గిస్ట్ అండ్ కెమిస్ట్ స్టేట్ ఎలక్షన్ లో కీలక పాత్ర వహించినందుకు వాళ్ల కార్యవర్గంలో స్టేట్ జాయింట్ సెక్రటరీగా ఎన్నికయ్యారు 30 సంవత్సరాలుగా డ్రగ్గిస్ట్ అండ్ కెమిస్ట్రీ గా ఉండి ముందుగా వెంకటాపురం సెక్రటరీగా అధ్యక్షులుగా మరియు జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికై ఇప్పుడు స్టేట్ జాయింట్ సెక్రటరీగా ఎన్నికవ్వడం చాలా గర్వకారణంగా ఉందని వెంకటాపురం మెడికల్ యూనియన్ సభ్యులు మరియు ములుగు జిల్లా మెడికల్ యూనియన్ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు

# తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య

**ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, దాస్యం వినయ్ భాస్కర్**

ఏప్రిల్ 03, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

శుక్రవారం బాలసముద్రంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయం నందు తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జయంతి ఉత్సవం బీఆర్ఎస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినికాంత్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు, దొరల పెత్తందారీ విధానానికి వ్యతిరేకంగా పోరాడి అమరుడైన బహుజన వీరుడు దొడ్డి




కొమురయ్య అని అన్నారు. తెలంగాణ ప్రజలను చైతన్య పరిచింది. బాంచెన్ దొరా నీ కాళ్ల మొక్కుతా అన్న బడుగు జీవుల చేత ఆయుధాలు పట్టించిన ధీరుడు అని తెలిపారు. గ్రామాల్లో ప్రజలు వెట్టిచాకిరి రద్దు కోసం, పన్నులకు వ్యతిరేకంగా పోరాడారని అన్నారు.కొమురయ్య బలి దానం తెలంగాణ సాయుధ పోరాటానికి పురుడు పోసిందని వివరించారు. తెలంగాణ కోసం పోరాడిన మహనీయులకు గుర్తింపును ఇచ్చి, వారి జయంతులను, వర్ధంతులను అధికారికంగా నిర్వహించిన ఘనత కేసీఆర్ ది, బీఆర్ఎస్ పార్టీది అని అన్నారు.కార్యక్రమంలో కార్పొరేటర్ చెన్నం మధు, మాజీ కార్పొరేటర్లు కుసుమ లక్ష్మీ ్మ నారాయణ, మేకల బాబు రావు, డివిజన్ అధ్యక్షులు పున్నం చందర్, కోటేశ్వర్ రావు, సదాంత్, కోటి లింగం, నాయకులు రఘు, ఉదిత్, శ్రీనాథ్, రాజు యాదవ్, మహమూద్, సారిక, రామ్మూర్తి, బిక్షపతి, శ్రీధర్, మహేందర్, సాంబయ్య, వినీల్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు బకాయిలపై హైకోర్టు తీర్పు సరికాదు

**పేద విద్యార్థులు చదువులకు తీవ్ర నష్టం**

**ప్రభుత్వ హామీలతో కళాశాలలో విద్యార్థులను చేర్చుకున్నారు**

**ఏ ఐ ఎఫ్ డి ఏస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ గడ్డం నాగార్జున**

ఏప్రిల్ 03, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

ఫీజు బకాయలపై హైకోర్టు తీర్పు సరికాదని అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య(ఏ ఐ ఎఫ్ డి ఏస్) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున పత్రిక ప్రకటన విడుదల చేశారు . ఈ సందర్భంగా గడ్డం నాగార్జున మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఫీజు బకాలపై ఇచ్చిన తీర్పులో విద్యార్థుల నుండి వసూలు చేసుకుని ప్రభుత్వం ఇచ్చిన తర్వాత తిరిగి విద్యార్థులకు



చెల్లించాలని తీర్పు సరైనది కాదని ఇది విద్యార్థుల చదువుల అభివృద్ధికి గొడ్డలిపెట్టాని హైకోర్టు తీర్పును పున:సమిక్ష చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య(ఏ ఐ ఎఫ్ డి ఏస్) తెలంగాణ రాష్ట్ర కమిటీ కోరుతున్నది. ప్రైవేటు కళాశాలలు ప్రభుత్వం ప్రకటించిన ఫీజు పథకం అమలు చేస్తామని అంగీకారాన్ని తెలిపి విద్యార్థులను చేర్చుకున్నారని, అలాంటిది ప్రైవేటు యజమాన్యాల బకాయిలను చెల్లించకుండా నిరక్ష ్యల్ల చేస్తున్న ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వకుండా విద్యార్థుల నుండి వసూలు చేసుకోండి అనే తీర్పు సరైనది కాదు అని అన్నారు. అణగారిన వర్గాల నుండి ఇప్పుడే ఉన్నత విద్యలోకి వస్తున్న ప్రధానంగా ఈ ఫీజులు పొందే వారు పేద విద్యార్థులు వారిలో రాష్ట్రంలో 14 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ విద్యార్థులే ఈ పథకం కింద లబ్ధి పొందుతున్నారని, వారు ఈ తీర్పు వలన మరింత ఇబ్బందులకు గురి అవుతారని, ఇప్పటికే రాష్ట్రంలో ప్రైవేటు యజమాన్యాలు ఫీజు బకాయిలు రావడంలేదని, పేద విద్యార్థుల సర్టిఫికెట్స్ ఇవ్వకుండా వేధింపులకు గురి చేస్తున్నారని అన్నారు. దీనివల్ల గతంలో విద్యార్థులు ఆత్మహత్యలు కూడా చేసుకున్నారని, ప్రభుత్వం తక్షణమే రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విడుదల చేసి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్నిఏ ఐ ఎఫ్ డి ఏస్ డిమాండ్ చేస్తుంది అని అన్నారు. హైకోర్టు తీర్పును పున: సమీక్షి ంఛి ప్రభుత్వానికి తక్షణమే ఫీజు విడుదల కోసం ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

## కరుణాపురంలో ఘనంగా గుడ్ ఫ్రైడే సిలువ యాత్ర

ధర్మసాగర్, ఏప్రిల్ 3 (ప్రభాతవార్త):



ధర్మసాగర్ మండలం కరుణా పురం గ్రామంలో గుడ్ ఫ్రైడే సందర్భంగా పరిశుద్ధ సిలువ మార్గ యాత్ర ను భక్తిశ్రద్ధలతో ఘన ంగా నిర్వహించారు. గ్రామ వీధుల గుండా సాగిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని విచారణ గురువులు ఫాదర్ సుధాకర్ ఆధ్వర్య ంలో నిర్వహించారు. ఈ సిలువ యాత్రలో బైరపాక భార్గవ్ యేసు ప్రభువు వేషధారణలో పాల్గొని బ. ్ క ్ ్త ల న ్ ం ఆకట్టుకున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుర్రపు రీనా ప్రవీణ్, గ్రామ పెద్దలు, సెయింట్ అగస్టిన్స్ యూత్ సభ్యులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ వైస్ చైర్మన్‌గా మాదాసి సురేష్

ఆత్మకూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 3:



ప్రభుత్వం అధికారికంగా నిర్వహించనున్న మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీకి వైస్ చైర్మన్‌గా మండలంలోని నాగయ్యపల్లి గ్రామానికి చెందిన మాదాసి సురేష్ ఎంపికయ్యారు. ఏప్రిల్ మాసంలో నిర్వహించనున్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, స్వాతంత్ర్య సమరయోధుడు మరియు మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్, మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాల సందర్భంగా ఈ కమిటీని ఏర్పాటు చేశారు.శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ రవి, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు నిర్మల అధ్యక్షతన దళిత సంఘాల నాయకులతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వివిధ దళిత సంఘాల ప్రతినిధులు పాల్గొని మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీని ఎన్నుకుని అధికారులకు సమర్పించారు.ఈ సందర్భంగా తనను వైస్ చైర్మన్‌గా ఎంపిక చేసినందుకు సీనియర్ దళిత ఉద్యమ నాయకుడు, మహాజన సోషలిస్ట్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి మంద కుమార్ మాదిగతో పాటు చుంచు రాజేందర్, గద్దల సుకుమార్ మాదిగ, బుర్రి సతీష్ మాదిగ, మేడ రంజిత్, అంకేశ్వర రామచందర్ రావులకు మాదాసి సురేష్ కృతజ్ఞతలు తెలిపారు.గత దశాబ్దకాలంగా మహనీయుల ఆలోచనల బాటలో నడుస్తూ సామాజిక అసమానతలపై పోరాడుతున్న మాదాసి సురేష్ వైస్ చైర్మన్‌గా ఎంపిక కావడంపై పలువురు దళిత సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.




## ఆదామ్స్ శాంతమ్మ ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రీడా దుస్తులు పంపిణి

ధర్మసాగర్ ఏప్రిల్ 3( ప్రభాతవార్త):



సీఎం కప్ 2025 26 రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొని ప్రతిభ కనబరిచిన ధర్మసాగర్ మండలానికి చెందిన పలువురు ఫెన్సింగ్ ఉషు క్రీడాకారులకు క్రీడా దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని ఆదామ్స్ శాంతమ్మ ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వ్యవస్థాపకుడు గంగారపు అజయ్ ఆదాం అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు.గంగారపు ఆదాం చిన్న కుమార్తె గంగారపు సునీత వారి పిల్లలు అంటో మెల్విన్ అంజిలీనా మెర్లిన్ ల పుట్టినరోజు సందర్భాన్ని పురస్కరించుకొని క్రీడాకారులకు క్రీడా దుస్తులు స్పాన్సర్ చేశారు.ఈ సందర్భంగా ఆదామ్స్ శాంతమ్మ ఫౌండేషన్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు అజయ్ ఆదాం మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులకు చేయూతను అందించాలని ఉద్దేశంతో క్రీడా దుస్తుల పంపిణీ కార్యక్రమం చేపట్టామని ఈ సదవకాశాన్ని వినియోగించుకొని భవిష్యత్తులో క్రీడలలో ఉన్నత స్థానాలలో రాణించాలని క్రీడాకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బూడిద విజయ గంగారపు భాస్కర్ రావు జన్ను అనురాగ్ పోలుమారి ప్రవీణ్ కుమార్ పోలుమారి ప్రపుల్ల కుమార్ మాచర్ల ప్రవీణ్ పోలుమారి రణధీర్ గంగారపు రమేష్ ధర్మసాగర్ గ్రామ సర్పంచ్ మాచర్ల జ్యోతి ఏలియా, సాయి పేట సర్పంచ్ అడాలి లక్షి ్మ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మసాగర్‌లో లాజర్స్ ఫౌండేషన్ ప్రారంభం

ధర్మసాగర్, ఏప్రిల్ 3 (ప్రభాత వార్త):

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో లాజర్స్ ఫౌండేషన్‌ను ప్రారంభించినట్లు వ్యవస్థాపకుడు బొడ్డు ప్రణయ్ కుమార్ తెలిపారు. శుక్రవారం గుడ్ ఫ్రైడే పర్వదినాన్ని పురస్కరించుకుని సహాయమాత కొండ వద్ద ఈ ఫౌండేషన్ ప్రారంభ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ధర్మసాగర్ విచారణ గురువు ఫాదర్ జోజి బాబు ప్రార్థనలతో ఫౌండేషన్‌ను అధికారికంగా ప్రారంభించారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా సహాయమాత కొండలో నిర్వహించిన సిలువ మార్గంలో పాల్గొన్న సుమారు వెయ్యి మంది భక్తులకు లాజర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ, మంచినీటి ఏర్పాట్లు చేశారు.ఈ సందర్భంగా బొడ్డు ప్రణయ్ కుమార్ మాట్లాడుతూ, పేదలు, మహిళలు, యువతకు ఉపయోగపడే పలు సేవా కార్యక్రమాలను లాజర్స్ ఫౌండేషన్ ద్వారా ముందుకు తీసుకెళ్లనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నక్క శీను, సందేల సునీల్, బొడ్డు రఘు ప్రసాద్, మాచెర్ల విజయ్ కుమార్, మాచెర్ల చిరంజీవి, బొడ్డు కౌశిక్, బొడ్డు వివేక్ తదితరులు పాల్గొన్నారు.



# ఇల్లందలో ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి

## ఉపాధి హామీ కూలీలకు, మార్కెట్లో పనిచేస్తున్న హమాలీలకు మజ్జిగ పంపిణీ చేసిన శివాజీ యూత్

వర్ధన్నపేట/ఏప్రిల్ 03 ప్రభాత వార్త



మరాఠా సామ్రాజ్య స్థాపకులు, ధర్మ రక్షకులు ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతిని పురస్కరించుకుని ఇల్లంద గ్రామంలో ఛత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో అభినందనీయమైన సేవా కార్యక్రమాలు నిర్వహించారు. శివాజీ మహారాజ్ ఆశయాలకు అనుగుణంగా, కష్టజీవుల చెంతకు చేరి వారికి అండగా నిలిచారు.

**ఘన నివాళులు:** ముందుగా గ్రామంలోని శివాజీ మహారాజ్ చిత్రపటానికి యూత్ సభ్యులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. శివాజీ మహారాజ్ ధైర్యసాహసాలు నేటి యువతకు మార్గదర్శకమని యువత స్మరించుకున్నారు. వేసవి తీవ్రత ఎక్కువగా ఉండటంతో, ఎండలో కష్టపడే శ్రమజీవుల దాహం తీర్చడమే లక్ష్యంగా ఉపాధి హామీ పనులు జరుగుతున్న నేపథ్యంలో. ఇల్లంద గ్రామ పరిధిలో జరుగుతున్న ఉపాధి హామీ పనుల్లో నిమగ్నమైన మహిళా కూలీల వద్దకు వెళ్లి వారికి చల్లని మజ్జిగ, పెరుగును పంపిణీ చేశారు. ఎర్రటి ఎండలో పనిచేస్తున్న తమకు ఈ సాయం ఎంతో ఉపశమనాన్ని ఇచ్చిందని మహిళా కూలీలు ఆనందం వ్యక్తం చేశారు. స్థానిక మార్కెట్ యార్డులోకష్టపడే హమాలీలకు, ఇతర మహిళా కూలీలకు కూడా మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శివాజీ యూత్ ప్రతినిధులు మాట్లాడుతూ శివాజీ మహారాజ్ పేదల పక్షపాతి. ఆయన వర్ధంతి నాడు ఆడంబరాలకు పోకుండా, కష్టపడి పనిచేసే కూలీలకు, హమాలీలకు సేవ చేయడం మాకు సంతృప్తిని ఇచ్చింది. ప్రజల కష్టాల్లో పాలుపంచుకోవడమే ఆయనకు మేము ఇచ్చే నిజమైన నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివాజీ యూత్ అధ్యక్షుడు జోగుల సంపత్, ప్రధాన కార్యదర్శి సట్ల అనిల్ గౌడ్, కార్యదర్శి మడ్డి శివ, కోశాధికారి పెండోట పవన్, శ్రావణ్, సుంకరి నాగరాజు, తాండ్ర హరీష్, శ్రీకాంత్, మచ్చ రాము, రాంచరణ్ తేజ్, తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ వార్త

## చిన్నారి లాస్య పటేల్‌ను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

వర్ధన్నపేట/ఏప్రిల్ 03 ప్రభాత వార్త



వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం వెంకట్రావుపల్లె గ్రామంలో శుక్రవారం సందడి నెలకొంది. గ్రామ సర్పంచ్ కుల్ల పావని యకాంతం దంపతుల కుమార్తె కుల్ల లాస్య పటేల్ నూతన వస్త్ర పుష్పాలంకరణ వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు ముఖ్య అతిథిగా హాజరయి చిన్నారి లాస్య పటేల్‌కు నూతన వస్త్రాలను అందజేసి, నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని దీవించారు. సర్పంచ్ కుటుంబ సభ్యులతో ముచ్చటించిన ఆయన, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నిమ్మని శేఖర్ రావు, మున్సిపల్ ఛైర్మన్ పాలకుర్తి సారంగపాణి, మార్కెట్ ఛైర్మన్ నరుకుడు వెంకటయ్య, మల్లికార్జున స్వామి ఆలయ ఛైర్మన్ కమ్మగోని ప్రభాకర్, పి.ఏ.సి.ఎస్ మాజీ అధ్యక్షుడు రాజేష్ ఖన్నా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజీ రెడ్డి, మండల అధ్యక్షుడు ఎద్దు సత్యం, జిల్లా ఎస్.సి సెల్ అధ్యక్షుడు తుల్ల రవి, స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమరయ్య ఆశయాలు కొనసాగించాలి

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :



కాకతీయ యూనివర్సిటీ పరిపాలన భవనంలో బీసీసెల్ సంచాలకులు డాక్టర్ బోడిగే సతీష్ అధ్యక్షతన దొడ్డి కొమురయ్య జయంతి కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం హాజరై మాట్లాడుతూ దొడ్డికొమురయ్య ఆశయాలను యువత కొనసాగించాలని తెలిపారు. జనగామ తాలూకా కడివెండి గ్రామానికి చెందిన దొడ్డి కొమురయ్య తెలంగాణ సాయుధ పోరాటంలో విస్నూర్, దేశ్‌ముఖ్‌లకు వ్యతిరేకంగా పోరాడి 19వ ఏటనే అమరుడైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య కట్ల రాజేందర్, అకుట్ ప్రెసిడెంట్ ఆచార్య వెంకటరామిరెడ్డి, కేయూ అభివృద్ధి అధికారి ఆచార్య వాసుదేవరెడ్డి, ఐక్యూ ఎస్‌సి సంచాలకులు ఆచార్య నరసింహచారి, స్టూడెంట్ అఫైర్స్ ఆచార్య మామిడాల ఇస్తారి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణ, డాక్టర్ చిర్రరాజు, యూనివర్సిటీ విద్యా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్ డాక్టర్ సూర్యం, డాక్టర్ ఎర్రబొజ్జు రమేష్, కేయూ పీఆర్ఓ డాక్టర్ వల్లాల పృథ్వీరాజ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాని మిషన్ భగీరథ నీరు

### చెరువు నీరు ప్రజలకు అందించడం కోసం శ్రమిస్తున్న సిబ్బంది

వర్ధన్నపేట/ఏప్రిల్ 03 ప్రభాత వార్త:



వర్ధన్నపేట మండలంలోనే అతి పెద్ద గ్రామం ఇల్లంద ఆ గ్రామానికి మిషన్ భగీరథ నీరు సరిగ్గా అందక పోవడంతో వేసవి కాలం కావడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దింతో గతంలో మూలకు పడిన పాత కనెక్షన్ల ను పునరుద్ధరణ చేసే పనిలో ఇల్లంద గ్రామ పంచాయతీ పాలకవర్గం నిమగ్నమయ్యారు. గ్రామంలో ని ఊర చెరువు, శ్రీ లక్ష్మి ్మ నరసింహ స్వామి, రామ లింగేశ్వర స్వామి దేవాలయం , శివానగర్ శివారు లోని బోరుతో పాటు గ్రామంలో పలు చోట్ల లీకేజిలను గుర్తించి నీటికి అంతరాయం లేకుండా సరిచేశారు. మిషన్ భగీరథ నీరు రాకపోయినా గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండేందుకు ప్రత్యన్మయంగా గ్రామంలో పలుచోట్ల బోర్లు రిపేర్ చేయడం జరిగిందన్నారు గ్రామ సర్పంచ్ బేతి సాంబయ్య ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొచ్చు జ్యోతి యాదగిరి, వార్డు సభ్యులు మైభా రాజేందర్, శైలజ అనిల్, సంకినేని భీమారాజు, సిబ్బంది వెంకటరమణ, గ్రామస్తులు పోశాల మధుకర్, బొడ్డుపెల్లి శ్రీకాంత్, పొన్నాల నాగరాజు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి, శివాజీ మహారాజ్ వర్ధంతి వేడుకలు

### కాటారంలో విప్లవ వీరులకు ఘన నివాళి

### ఆదర్శనీయుల బాటలో నడవడమే వారికిచ్చే నిజమైన నివాళి...

కాటారం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో శుక్రవారం తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జయంతి మరియు ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి వేడుకలను స్థానిక ప్రజలు, కమిటీ సభ్యులు మరియు వివిధ రాజకీయ పార్టీల నాయకులు అత్యంత ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో దొడ్డి కొమురయ్య మరియు ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం పోరాడి ప్రాణాలర్పించిన దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని కొనియాడారు. అలాగే, హైందవ ధర్మ రక్షణ కోసం మరియు స్వరాజ్య స్థాపన కోసం పోరాడిన ఛత్రపతి శివాజీ మహారాజ్ ధైర్యసాహసాలు చిరస్మరణీయమని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న రాజకీయ పార్టీల నాయకులు మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం దొడ్డి కొమురయ్య జయంతిని అధికారికంగా నిర్వహించడం గర్వకారణమని పేర్కొన్నారు. మహనీయుల ఆశయాలను గౌరవిస్తూ, సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల మండల అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, యువజన సంఘాల నాయకులు మరియు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## సోమిడి లో ఏసు సిలువ యాత్ర

కాజీపేట్ మండల్ ఏప్రిల్ 03(ప్రభాతవార్త)



కాజీపేట్ మండల్ సోమిడి లో బాలయేసు దేవాలయ సంఘం ఆధ్వర్యంలో, గుడ్ ఫ్రైడే సందర్భంగా యేసు ప్రభువు శిలువపై అనుభవించిన, కష్టాలు మానవుల పాపాలకొరకు, మరణించాడని యేసు యొక్క శ్రమలను, ప్రతి యొక్క కులానికి తెలిసే లాగున సిలువ యాత్ర, ప్రతి యొక్క గల్లి నుంచి సిలువ యాత్ర చేసి యేసు ప్రభువు పడిన కటోరా శ్రమలు, తెలిసే లాగున సోమిడి సంఘం నుంచి సంగపెద్దలు, యూత్ సభ్యులు, మహిళ మణులు చిన్నారి పిల్లలు పాల్గొన్నారు. ఈ యొక్క శ్రమలను విజయవంతం, పాల్గొని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఫాదర్, టి జోసెఫ్, సోమిడి సంఘం కమిటీ సభ్యులు, మహిళ మణులు, అందరు కలిసి యువతీ యువకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మృతుడి పార్థీవదేహానికి పలువురు శ్రద్ధాంజలి

వరంగల్ సిటి ఎప్రిల్3 ప్రభాతవార్త



నేషనల్ హ్యూమన్ రైట్స్ చిల్డ్రన్ అండ్ వుమెన్ ఎంపవర్మెంట్ ఆర్గనైజేషన్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షురాలు విలాసారం సంధ్యారాణి తండ్రి మరణించిన సందర్భంగా సంస్థ నాయకులు గాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నేషనల్ ఛైర్మన్ మహమ్మద్ మొయినుద్దీన్, జాతీయ కోశాధికారి వి. త్రివిక్రమ్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమ్మరి సంపత్, రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు బుర్ర కళ్యాణి, హనుమకొండ జిల్లా మహిళ ఉపాధ్యక్షురాలు అమరావతి, భూపాలపల్లి జిల్లా మహిళ ఉపాధ్యక్షురాలు సరిత పలువురు శ్రద్ధాంజలి ఘటించారు. మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ధైర్యం కలగాలని వారు ఆకాంక్షి ంచారు.

## గణితశాస్త్ర విభాగంలో రాజకుమార్‌కు డాక్టరేట్

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :



కాకతీయ యూనివర్సిటీ గణితశాస్త్ర విభాగ పరిశోధకుడు గడ్డం రాజ్‌కుమార్‌కు యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య కట్ల రాజేందర్ కు డాక్టరేట్ ను ప్రకటించారు. డాక్టర్ గడ్డం రాజ్‌కుమార్ "వేవ్ ప్రోగ్రెషన్ ఫినామినా ఇన్ మైక్రో ఎలాస్టిక్ సాలిడ్స్" అనే సిద్ధాంత గ్రంథాన్ని గణితశాస్త్ర అసోసియేట్ ప్రొఫెసర్ కే.సోమయ్య పర్యవేక్షణలో పూర్తి చేశారు. రాజ్‌కుమార్ పరిశోధన సమయంలోనే ఫిజిక్స్ ఆఫ్ ఫ్లూయిడ్స్ లాంటి అంతర్జాతీయ జర్నల్‌లో 4.3 థామ్సన్ రూటర్ ఇంపాక్ట్ ఫ్యాక్టర్ గల జర్నల్‌లో పరిశోధన పత్రాలు 2025 సంవత్సరంలో ప్రచురితమయ్యాయి. హన్మకొండ మండలం రెడ్డికాలనీకి చెందిన రాజకుమార్ ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యను అభ్యసించి డాక్టరేట్ సాధించినందుకు అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు, బంధువులు, కుటుంబసభ్యులు అభినందనలు తెలియజేశారు.

# భాషా దినోత్సవంను ఘనంగా నిర్వహించాలి

నర్సంపేట, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

భారతీయ భాష దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి బి. రంగయ్య నాయుడు పిలుపునిచ్చారు. నర్సంపేట పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో డివిజన్ స్థాయిలోని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుల సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఇఓ పాల్గొని మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా నర్సంపేట పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం జాతీయ భాషా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలన్నారు. మాతృభాష ప్రాధాన్యత, దాని ఆవశ్యకతను తెలియజేయాలన్నారు. దేశంలో భాష ఔన్నత్యం దాని గొప్పదనాన్ని తెలియపరచాలన్నారు. ఈ సందర్భంగా



విద్యార్థులకు భారతదేశ ఔన్నత్యంలో భాషల పాత్ర పై విద్యార్థులకు వకృత్వ పోటీలు జరపడం జరుగుతుందన్నారు. డివిజన్ లోని నర్సంపేట, చెన్నారావుపేట, నెక్కొండ, దుగ్గొండి, ఖానాపురం నల్లబెల్లి, మండలాలకు చెందిన ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన తెలుగు ఉపాధ్యాయుడు తో పాటు ప్రతి పాఠశాల నుండి ఇద్దరు విద్యార్థులు భాషా దినోత్సవానికి హాజరుకావాలని సూచించారు. వకృత్వ పోటీలో పాఠశాల నుండి ఒక్క విద్యార్థికి మాత్రమే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. శనివారం ఉదయం 8:30 నిమిషాలకు హాజరుకావాలని కోరారు. ఈ సమావేశంలో ఏఎంవో సృజంతేజ్, ఎస్ ఓ నాగేశ్వరరావు, నర్సంపేట ఎంఈఓ కొర్ర సారయ్య, దుగ్గొండి, ఎంఈఓ వెంకటేశ్వర్లు, గీసుకొండ ఎంఈఓ రవీందర్, చెన్నారావుపేట ఎంఈఓ పాపమ్మ, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ఎ లద్దొండ రామస్వామి, రామచంద్రు, జ్యోతిలక్ష్మి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఎయిర్‌పోర్టుకు దొడ్డి కొమురయ్య పేరు పెట్టాలి

నర్సంపేట, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

వరంగల్ ఎయిర్‌పోర్టుకు తెలంగాణ రైతాంగ పోరాటం యోధుడు దొడ్డి కొమురయ్య పేరు పెట్టాలని నర్సంపేట డివిజన్ కురుమ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బుడిగొండ బిక్షపతి ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రైతాంగ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జయంతిని డివిజన్ కురుమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని ఘనంగా నిర్వహించారు. జయంతి అనంతరం పట్టణంలోని అమరుల స్థూపం నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు కురుమ సంఘం నాయకులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు బిక్షపతి మాట్లాడుతూ సందర్భంగా స్వతంత్ర ఉద్యమంలో భగత్ సింగ్



కి ఎంతటి పేరు ప్రఖ్యాతలు ఉన్నాయో అంత గొప్ప వీరుడు కొమురయ్య అని, తెలంగాణ భగత్ సింగ్ పేరు గాంచిన వ్యక్తి మన దొడ్డి కొమురయ్య అని ,అలాంటి దొడ్డి కొమురయ్య వారసులం అయిన మనమంతా మన కులాభివృద్ధి కోసం సంఘటితమై ఏకతాటిపై ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తెలంగాణ సాయుధ రైతంగ పోరాటంలో దొడ్డి కొమురయ్య యొక్క పోరాట చరిత్రని నేటి తరానికి అందించడంలో మనమంతా ముఖ్యపాత్ర పోషించాలని అన్నారు. అదేవిధంగా దొడ్డి కొమురయ్య చరిత్రని పాఠ్యాంశంలో చేర్పించాలని మనమందరం దానికోసం కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా వుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కురుమ సంఘం నాయకులు అల్లి రవి, అమ్మ రాజేష్, కంకల రాజు, కంచు రాజు అమ్మ రాజు, పోత రాజు బాబు , కోరె కుమారస్వామి, కుండె రాజు కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం



చెన్నారావుపేట, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

మండలంలోని ఝల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంటిని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ప్రభుత్వం మంజూరు చేయగా లబ్ధిదారులు సకాలంలో నిర్మాణం పూర్తి చేశారు గృహప్రవేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నఎమ్మెల్యే కొబ్బరి కాయ కొట్టి రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా లీలిత మాట్లాడుతూ పేదోడి కలని నేడు ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు పల్లెల్లో ఇందిరమ్మ ఇండ్ల పండుగ సంబరాలు జరుగుతున్నాయని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లతో పేదోడి కల సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలోకిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు దేవేందర్ రావు, టిపిసిసి మెంబర్ రంజిత్ రెడ్డి, పడిదల నవీన్ రావు, మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, బండి రమేష్, కేతిడి రవీందర్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు గోపాల్ నాయక్, జల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు బదావత్ బాలు నాయక్, కుర్ర వెంకటేశ్వర్లు, బదావత్ రాజు, కొర్ర శివ,జరుపుల ప్రవీణ్,కాట శ్రీనివాస్, బిట్ల శ్రీనివాస్, బోడ కిషన్, వీరస్వామి, అంబాల శ్రీనివాస్,ఇరుకల శ్రీనివాస్, అంబాల రవి, జక్కా రవి, తదితరులు పాల్గొన్నారు.

# డిబీఎం-40 కాలువను పరిశీలించిన కలెక్టర్

నర్సంపేట, ఏప్రిల్ 3, ప్రభాతవారనత

మండలంలోని లక్ష్నపల్లి గ్రామం వద్ద శుభ్రపరిచిన డిబీఎం-40 కాలువను జిల్లా కలెక్టర్ డా. సత్య శారద శుక్రవారం పరిశీలించారు. కాలువ శుభ్రపరిచే పనుల పురోగతిని, నీటి ప్రవాహ పరిస్థితిని కలెక్టర్ సమీక్షించారు. కాలువల ద్వారా రైతులకు సమయానికి నీరు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే, కాలువల



నిర్వహణను నిరంతరం పర్యవేక్షిస్తూ ఎక్కడైనా అడ్డంకులు ఉంటే వెంటనే తొలగించాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికతో పనులు నిర్వహించాలని, సాగునీటి సరఫరాలో లోపాలు రాకుండా చూడాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఆర్డిఓ ఉమారాణి, ఇరిగేషన్ ఈ ఈ సుదర్శన్, ఈ ఈ సునీత, జిల్లా ఇరిగేషన్ అధికారి ప్రశాంతి, డి ఈ సంతోష్, సంబంధిత ఏ ఇ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

చెన్నారావుపేట, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

చెన్నారావుపేట గ్రామంలో స్నేహితురాలి కుటుంబానికి తోటి మిత్రులు అండగా నిలిచారు ఇటీవల కోరే రజిత భర్త శ్రీనివాస్ ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ విషయం తెలుసుకున్న రజిత చిన్ననాటి స్నేహితులు 2006 2007 పదవ తరగతి చదివిన మిత్రబృందం అందరూ ముందుకు వచ్చారు తమ వంతుగా సహాయంగా 25,500 రూపాయలు ఆర్థిక సహాయం అందించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో మాదాసి రమేష్, సింగారపు సునీల్ మండ విక్రం, నాగరాజు, షేక్ ఇమామ్, గొట్టె రాజేందర్, దామోదర చారి, రజిని, శిరీష, స్వరూప, రజిత, నాగవేణి, రమ పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

నర్సంపేట, ఏప్రిల్ 3, ప్రభాతవార్త



పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యశాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు, ఔషధాల లభ్యత, శుభ్రత, రోగుల సౌకర్యాలు తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించారు. రోగులతో మాట్లాడి వారికి అందుతున్న చికిత్స పై వివరాలు తెలుసుకున్నారు. ఆసుపత్రిలో శుభ్రతను కచ్చితంగా పాటించాలని, రోగులకు సమయానికి మెరుగైన వైద్య సేవలు అందించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. అవసరమైన మందులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలని, సిబ్బంది విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఆర్డీవో ఉమారాణి, ఆసుపత్రి పర్యవేక్షకులు కిషన్ నాయక్, డాక్టర్లు, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులను పరిశీలించిన కౌన్సిలర్



నర్సంపేట, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

మున్సిపాలిటీ 26వ వార్డులో నూతన సీసీ రోడ్డు పనులను కౌన్సిలర్ మండల శ్రీదేవి శ్రీనివాస్ శుక్రవారం ప్రారంభించారు. నర్సంపేట మున్సిపల్ పరిధిలోని వార్డు అభివృద్ధిలో భాగంగా నేడు నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను నెహ్రూ పార్క్ కాంప్లెక్స్ మెయిన్ రోడ్డు నుండి పెద్ద కాలువ వరకు సుమారు 20 లక్షల రూపాయల టఫిడ్కో (టియూఎఫ్ఐడీసీ) నిధుల వ్యయంతో చేపట్టనున్న ఈ రోడ్డు పనులను స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ మండల శ్రీదేవి శ్రీనివాస్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అభివృద్ధి పట్టణ ప్రగతిలో భాగంగా టఫిడ్కో నిధుల ద్వారా మంజూరైన ఈ అంతర్గత రోడ్ల నిర్మాణంలో భాగంగా పనులు ప్రారంభించి నిర్మాణ నాణ్యతను పరిశీలించారు. కాంట్రాక్టర్లు ఏజెన్సీ వారు ఎక్కడా నిబంధనలు అతిక్రమించకుండా, ప్రజలకు సుదీర్ఘకాలం ఉపయోగపడేలా అత్యంత నాణ్యతతో పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. వార్డులోని ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకుని, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని మండల శ్రీదేవి శ్రీనివాస్ గారు ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యులు రిటైర్డ్ టీచర్లు సదానంద చారి, భాస్కరాచారి, నాయకులు వెల్పులకన్నయ్య, గుండెబోయిన శివకోటి, అడప రాంబాబు, వెల్పుల శ్రీను, నీరటి రంజిత్, సంఘ లింగమూర్తి, సంఘ రమేష్, నాడెం రామకృష్ణ, ఏజెన్సీ సుప్రవేజర్ సతీష్, వార్డు ప్రజలు పాల్గొన్నారు

## పేదోడి ఇంటి కలను నెరవేర్చింది ఇందిరమ్మ రాజ్యం

నర్సంపేట, ఏప్రిల్ 3, ప్రభాతవార్త



పేదోడి ఇంటి కలను నెరవేర్చింది ఇందిరమ్మ రాజ్యమని నర్సంపేట 17వ వార్డు కౌన్సిలర్ సలావుద్దీన్ అయూబ్ ఖాన్ అన్నారు. శుక్రవారం ఎన్‌టీఆర్ నగర్‌లో గుడికందుల చిత్ర-సందీప్‌ల ఇందిరమ్మ గృహాన్ని ప్రారంభించి ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. మునుపెన్నడు లేని విధంగా పేదలకు ఇండ్లు అందించే బృహత్తర కార్యక్రమం చేబూనింది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వమే అని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జామా మజీద్ కమిటీ అధ్యక్షులు మీర్జామసూద్‌అలీబేగ్, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సుల్లోనే సురక్షితమైన ప్రయాణం

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**చింతకుంట రామయ్య పల్లి లో ఆర్టీసీ బస్ సర్వీస్ ప్రారంభం**

**చిట్యాల, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :**



ఆర్టీసీ బస్సుల్లోనే సురక్షితమైన ప్రయాణం అని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్పష్టం చేశారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని చింతకుంట రామయ్య పల్లి లో ఆర్టీసీ బస్ సర్వీస్ ను సర్పంచ్ మటిక సుజాత రవీందర్ ఆధ్వర్యంలో పరకాల డిపో మేనేజర్ రాంప్రసాద్ తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ప్రయాణికులు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించకుండా ఆర్టీసీ బస్సు సర్వీసులలోనే ప్రయాణం చేసి, సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. మహాలక్ష్మి పథకం తో రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పించడం జరిగిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం అనేక పథకాలను రూపొందించి అమలుపరుస్తుందని పేర్కొన్నారు. ఆర్టీసీ బస్సు సర్వీసులను ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి, టేకుమట్ల మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కామిడీ రత్నాకర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య, చిట్యాల టౌన్ అధ్యక్షుడు గంగాధరి రవీందర్, మాజీ ఎంపీటీసీలు కటుకూరి పద్మ నరేందర్, దబ్బట అనిల్, యూత్ మండలాధ్యక్షుడు అల్లకొండ కుమార్, పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ బుర్ర శ్రీనివాస్ గౌడ్, నాయకులు సంపత్ రావు, చిలుకల రాజ కొమురయ్య, పుల్లూరి సతీష్, పర్లపల్లి కుమార్, నైన్ పాక, ఏలేటి రామయ్య పల్లి సర్పంచ్ లు నక్క భాస్కర్, కొడారి అశోక్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు

**మహదేవపూర్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త**



మండలంలోని రాపెల్లికోట గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు సర్పంచ్ కళ్ళ గట్టయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామస్తులు, పెద్దలు, రాజకీయ, సామాజిక సంఘాల నాయకులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.వేడుకల ప్రారంభంలో సర్పంచ్ కళ్ళ గట్టయ్య సహా గ్రామ పెద్దలు దొడ్డి కొమురయ్య, దొడ్డి మల్లయ్య సంఘాల నాయకుల ఫోటోలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ…దొడ్డి కొమురయ్య సాయుధ పోరాటం గురించి గుర్తుచేసిన నేతలుఈ సందర్భంగా రాపెల్లికోట సర్పంచ్ కళ్ళ గట్టయ్య,సీనియర్ జర్నలిస్టు, మాజీ మండల అధ్యక్షుడు కాట్రేవుల లచ్చన్న, అఖిల భారత యాదవ సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు మాట్లాడారు.భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి అమరులైన వారిలో దొడ్డి కొమురయ్య కూడా ఒక పోరాట యోధుడని గుర్తుచేశారు.రాయలా సర్కారు, దేశ్‌ముఖ్లు, భూస్వాముల వ్యవస్థలో ప్రజలు వెట్టి చాకిరి, అధిక పన్నులు, దోపిడీ చెంత బాధపడుతున్నందున, ఆ అన్యాయాలకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రాంతం అంతటా ఆంధ్ర మహాసభ నాయకత్వంలో తిరుగుబాటు ఉద్యమం మొదలైందని వివరించారు.గ్రామాల్లో సాయుధ పోరాటం, సంఘాలు, నాయకత్వంప్రసంగిస్తూ నేతలు గత కాలంలో గ్రామాల్లో సాయుధ పోరాటం ఎలా మొదలైంది నేపథ్యం గురించి వివరించారుకార్యక్రమంలో గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులుబట్టి శ్రీశైలం,బట్టి దేవక్క,శ్రీనివాస్,అఖిల భారత యాదవ సంఘం కమిటీ సభ్యులుఅనుముల రవీందర్,కాట్రేవుల దేవేందర్,మలవేని బానేష్,తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమరయ్య త్యాగాలు, పోరాట స్ఫూర్తి చిరస్మరణీయం

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**భూపాలపల్లి లో ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు**

**ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**



తెలంగాణ సాయుధ పోరాటంలో దొడ్డి కొమరయ్య త్యాగాలు, పోరాట స్ఫూర్తి చిరస్మరణీయమని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పేర్కొన్నారు. శుక్రవారం తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య జయంతి వేడుకలు భూపాలపల్లి ఐడిఓసి కార్యాలయంలోని సమావేశ మందిరంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి ముఖ్య అతిథిలుగా హాజరై దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ దొడ్డి చూపిన ధైర్యం, అంకిత భావం నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. సమాజంలో సమానత్వం, న్యాయం కోసం పోరాడిన మహనీయుల మార్గంలోనే మనదరం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.అనంతరం బిసి సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు దొడ్డి కొమురయ్య సేవలను స్మరించుకొని ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి ఇందిర, సహాయ వెనకబడిన తరగతుల అభివృద్ధి అధికారి క్రాంతి కిరణ్, మున్సిపల్ వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, కౌన్సిలర్ అప్పం కిషన్, యాదవ సంఘ జిల్లా అధ్యక్షులు మేకల సంపత్, మరియు సదానందం, సతీష్, యాదవ మరియు కురుమ సంఘ నాయకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్ల సీజ్

**మహదేవపూర్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త**

మండల పరిధిలో అక్రమ ఇసుక రవాణాపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. విశ్వసనీయ సమాచారం మేరకు శుక్రవారం మహదేవపూర్ ఎస్సై కె. పవన్ కుమార్ తన సిబ్బందితో కలిసి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో భాగంగా మహదేవపూర్ మరియు అంబటిపల్లి ప్రాంతాల్లో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పోలీసులు పట్టుకున్నారు. పట్టుబడిన ట్రాక్టర్ల డ్రైవర్లను విచారించగా, వారిని కుదురుపల్లికి చెందిన గోగుల మల్లికార్జున్ మరియు కిష్టారావుపేటకు చెందిన బీసుల లక్ష్మీనారాయణగా గుర్తించారు. ఇసుక తరలింపునకు సంబంధించి ఎటువంటి అనుమతి పత్రాలు చూపకపోవడంతో, ఎస్సై పవన్ కుమార్ ఆ రెండు ట్రాక్టర్లను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. మండలంలో అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇసుక మాఫియాకు పాల్పడే వారిపై నిరంతరం నిఘా ఉంటుందని స్పష్టం చేశారు.




## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన బి ఆర్ఎస్ నాయకులు

**చిట్యాల, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:**



మండల కేంద్రానికి చెందిన ఒర్సు చేరాలు అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బి ఆర్ ఎస్ యూత్ మండలాధ్యక్షుడు తౌటం నవీన్ మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. అనంతరం చేరాలు భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట టౌన్ అధ్యక్షుడు బుర్ర శ్రీధర్ గౌడ్, నాయకులు మేడిపల్లి శ్రీనివాస్, నేపాలి రాజేష్, గుండా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే చర్యలు తప్పవు

**రేగొండ ఎస్సై డి. సుధాకర్**

**రేగొండ ఏప్రిల్ 03 ప్రభాతవార్త :**



బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం నేరమని, వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని రేగొండ ఎస్సై డి. సుధాకర్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలలో పోలీస్ హెచ్చరిక ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ సుధాకర్ ఒక ప్రకటన విడుదల చేశారు. రోడ్లు, పార్కులు, పబ్లిక్ ప్రదేశాలలో మద్యం సేవించడం చట్ట విరుద్ధం అని అన్నారు. అటువంటి వ్యక్తులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనం నడిపిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కార్ డ్రైవర్లు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. 18 సంవత్సరాలు నిండని వారు వాహనాలు నడపద్దని, తల్లిదండ్రులు దీనిపై శ్రద్ధ వహించాలని అన్నారు. రోడ్లపై వాహనాలు నిలిపివేయడం వల్ల ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయని అన్నారు. నిబంధనలు ఉల్లంఘి ంచిన వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజలు ట్రాఫిక్ నియ మాలు పాటించి పోలీసులకు సహకరించాలని తెలిపారు. వదంతులు నమ్మకుండా బాధ్యతయుతంగా వ్యవహరించాలని ఎస్ఐ సుధాకర్ పేర్కొన్నారు.

## నేడు కాళేశ్వరంలో సరస్వతి నది అంత్య పుష్కరాల అభివృద్ధి పనులపై సమీక్ష

**దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ**

**శైలజ రామయ్యర్ ఆధ్వర్యంలో సమావేశం**

**మహదేవపూర్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త**

మహాపుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలో త్వరలో జరగనున్న సరస్వతి నది అంత్య పుష్కరాల ఏర్పాట్లు, అభివృద్ధి పనులపై నేడు శనివారం ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. ఈ మేరకు శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎస్. మహేష్ శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 11:30 గంటలకు దేవస్థాన కార్యాలయంలో ఈ సమావేశం ప్రారంభం కానుందని తెలిపారు. దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ ఈ సమీక్షకు ముఖ్య అతిథిగా హాజరై, పుష్కరాల నిర్వహణకు సంబంధించి వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో పనుల పురోగతిని చర్చించనున్నారు.భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా స్నాన ఘట్టాల నిర్మాణం, మౌలిక సదుపాయాలు, భద్రత మరియు ఇతర అభివృద్ధి పనులపై ఈ సందర్భంగా అధికారులకు దిశానిర్దేశం చేయనున్నారు. ఈ కీలక సమావేశానికి సంబంధిత శాఖల అధికారులు సకాలంలో హాజరుకావాలని ఈఓ. మహేష్ కోరారు.

# అన్ని మతాల సారం ఒక్కటే

**-మతం మానవ విలువను పెంపొందించాలి**

**-ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్**

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:

అన్ని మతాల సారం ఒక్కటేనని మతం మానవ విలువను పెంపొందించే విదంగా ఉండాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. శుక్రవారం పట్టణ జమాతే ఇస్లామీ హింద్ పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇక్బాల్ అధ్యక్షతన రమాస్ హైస్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఈద్ మిలాప్




కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని జమాతే ఇస్లాం హింద్ తెలంగాణ ఉపాధ్యక్షుడు జనాబ్ సయ్యద్ సాదిక్‌తో కలసి మాట్లాడుతూ అన్ని మతాలు ఒకే విషయాన్ని చెబుతాయని ధర్మాన్ని ఆచరించడంలో తప్పు చేయరాదని, ధర్మం మానవాళి శ్రేయస్సు కోరుకుంటుందని, ప్రతి మతం తన పొగురు మతాన్ని గౌరవించాలని బోదిస్తుందన్నారు. మతాన్ని ఆచరించే క్రమంలో మానవియ కోణాన్ని చాటాలని, మతంతో సేవా దృక్పథాన్ని పెంపొందింప చేయడం వలన మనుషుల మద్య ప్రేమానురాగాలు పెంపొందింపబడి విద్వేషాలు తగ్గుతాయని ఫలితంగా మానవాళి ఐక్యతతో తమ జీవనాన్ని కొనసాగించగలుగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ, హిందు, ఇస్లాం మత గురువులు రెవరెండ్ కెనత్, శ్రీనివాసశర్మ, అలీంగిర్, జమాతే ఇస్లామి హింద్ జిల్లా అధ్యక్షులు సత్తార్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ అజయ్‌సారథి, అహ్మద్, గోపి, వెంకన్న, మల్లారెడ్డి, యాకుబ్, రమేష్, శ్రీశైలం, రాంజీనాయక్, మైన నాగయ్య, ఇమాముద్దిన్, ఇస్మాయిల్, జానీ, బషీర్, రహీం తదితరులు పాల్గొన్నారు.




## మండలంలో భక్తిశ్రద్ధలతో గుడ్‌ఫ్రైడే వేడుకలు

**-భక్తులను కంటతడి పెట్టించిన శిలువ మార్గం ప్రదర్శన**

గార్ల,ఏప్రిల్3,ప్రభాతవార్త:




ప్రపంచ మానవాళి జీవితాల్లో వెలుగులను నింపేందుకు ఏసుప్రభు ఈ లోకానికి వచ్చాడని, మనకోసం మరణించేందు కని పాపాలను ప్రాలద్రోలుటకు పాపులను మన్నిస్తూ శిలువమార్గం వేయబడినాడని ఆర్ సి ఎం చర్జ్ ఫాదర్ రే సాగర్ సంతోష్, ఫాదర్ సుధీర్‌లు అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో క్రైస్తవులు శుక్రవారం చర్చిలలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. మండలకేంద్రంలోని అంబేద్కర్ నగర్, ఇందిరానగర్ చర్చిలలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్ధనలు చేశ్యారు. అనంతరం స్థానిక ఇందిరానగర్ ఆర్‌సిఎం చర్చి ఫాదర్ రే సంతోష్ ఆధ్వర్యంలో పురవీదుల గుండా క్రైస్తవ సజీవ శిలువ మార్గ ప్రదర్శన నిర్వహించారు. ఏసుక్రీస్తు రక్షకబటుల వేసాధారణలో పురవీదుల గుండా శిలువ మార్గ ప్రదర్శనలో శిలువను మోస్తూ ప్రభువు పడిన బాధలు, కష్టాల ఇతివృత్తాంతాన్ని కళ్లకు కట్టినట్లుగా ప్రదర్శన దృష్యాలు అందరికి కంటతడి పెట్టించాయి. ఈ ప్రదర్శనలో క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో ప్రార్ధనలు, పాటలు పాడుతూ భజనలు చేస్తూ శాంతి సందేశాలతో భక్తులు ఏసు శిలువను తాకి పునితులైయ్యారు. ఈ సందర్భంగా దైవజనులు మాట్లాడుతూ పాపరహితుడైన ఏసుప్రభు మనకోసం శిలువపై ప్రాణాలు అర్పించారని ఏసు ప్రభువు మరణానికి ముందు శిలువకు అర్ధంలేదని మరణం తదుపరి శిలువకు రక్షణకు సాంకేతికంగా ప్రేమకు త్యాగానికి గుర్తింపబడుతుందని తెలిపారు. తప్పులను క్షమించుకొని అందరు కలసిమెలసి ఉండాలని, శాంతిమార్గంలో ప్రయాణం చేసే అందరిపై ఆ ప్రభువు చల్లని చూపు ఉండాలని గార్ల వేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ బానోత్ పార్వతిహతిరాంనాయక్ అన్నారు. ఏసుక్రీస్తు శిలువ మార్గం వేషాధారణలో ఆకారపు కిరణ్‌కుమార్, సహాయక గురువులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సిఎం సంఘం ఉపదేశి బాలస్వామి, సంఘ బాధ్యులు దాసు, ఆకారపు శ్రీను, రమేష్, వినయ్, కిరణ్, నరేష్, సుజాత, సరిత, మంగమ్మ, వెంకటమ్మ, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యమే మున్సిపాలిటి ప్రధాన లక్ష్యం

**-మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రగతిశ్రీపాల్‌రెడ్డి**

మరిపెడ,ఏప్రిల్3,ప్రభాతవార్త:



మరిపెడలోని ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడమే మరిపెడ మున్సిపాలిటి ప్రధాన లక్ష్యం అని మున్సిపల్ చైర్‌పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటి పరిధిలోని 4,13 వార్డుల్లో జరుగుతున్న పనులను స్వయంగా పరిశీలించారు. వీధుల్లో శుభ్రత, చెత్త తొలగింపు పనులపై దృష్టిసారిస్తూ అధికారులు, కార్మికులకు తగిన సూచనలు చేశారు. అనంతరం 9వ వార్డులో జరుగుతున్న మిషన్ భగీరథ పనులను సమీక్షించారు. త్రాగునీటి సరఫరా పనులు సమయానికి పూర్తిచేసి ప్రతి ఇంటికి నాణ్యమైన నీటిని అందించేలా చర్యలు తీసుకోవాలని సంబందిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ మెరుగు రాము, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ముదిరెడ్డి నరేష్‌రెడ్డి పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య ఆశయ సాధనలో ముందుకు సాగాలి

గార్ల,ఏప్రిల్3,ప్రభాతవార్త:



దొడ్డి కొమురయ్య ఆశయ సాధనలో అందరు ముందుకు సాగాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ అన్నారు. దొడ్డి కొమురయ్య జయంతిని పురస్కరించుకొని శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, బానిస బందనాల విముక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం నడిం బిగించి తెలంగాణ సాయుధ పోరాటంలో వీరమరణం పొందిన తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని అన్నారు. బానిస సంకేళ్లతో విసిగివేసారిన జనం తిరుగబడ్డ చరిత్ర ఎంతోమంది తమ ప్రాణాలను లెక్కచేయకుండా పోరాడిన త్యాగచరిత్ర దొడ్డి కొమురయ్యదని ఆయన పోరాటం ప్రపంచంలోని పీడిత ప్రజల్లో ఉద్యమస్ఫూర్తిని రగిల్చిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి రాగం రమేష్, జనార్ధన్, బిక్షమయ్య, వెంకటేశ్వర్లు, వీరన్న, నాగేశ్వరరావు, పిచ్చయ్య, రంగయ్య, శ్రీనివాస్, ఉపేందర్, బిక్షం, రాంబాబు, నాగరాజు, వినోద్, సంతోష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేటలో సీసీ కెమెరాల ఏర్పాటుకై పాలకవర్గం తీర్మాణం

బయ్యారం,ఏప్రిల్3,ప్రభాతవార్త:

మహబూబాబాద్ జిల్లా ఎస్పి శబరీష్ ఆదేశానుసారం మండలంలోని కొత్తపేట పంచాయతీలో సీసీ కెమెరాల ఏర్పాట్లకు సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలో పంచాయతీ పాలకవర్గం తీర్మానం చేసి గార్ల,బయ్యారం సిఐ రవీందర్, ఎస్సై తిరుపతికి శుక్రవారం తీర్మాణ పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి వార్డులో ప్రధాన సెంటర్‌లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దీంతో గ్రామంలో శాంతిభద్రతలు, ఇతర అసాంఘిక కార్యక్రమాలకు చెక్ పెట్టవచ్చని అన్నారు. ఈ నెల 8న జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో సీసీ కెమెరాలను ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి, ప్రాణాలను రక్షించడానికి ప్రభుత్వం చేపట్టిన అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక రహదారి భద్రత కార్యక్రమంలో భాగంగా వాహనదారుల్లో బాధ్యతాయుతమైన డ్రైవింగ్, హెల్మెట్ ధరించడం, సీట్‌బెల్ట్ వాడకం, డ్రంక్ అండ్ డ్రైవ్ నివారణపై అవగాహన కల్పిస్తున్నట్లు సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అలీ, వార్డు సభ్యులు సురేష్, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సామాజిక సమస్యలపై కవులు స్పందించాలి

మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్3,ప్రభాతవార్త:



సామాజిక సమస్యల పట్ల కవులు, రచయితలు స్పందించాలని, తమ రచనల ద్వారా సమాజానికి మార్గనిర్ధేశం చేసే బాధ్యత తీసుకోవాలని కేంద్ర సాహిత్య అకాడమి జనరల్ కౌన్సిల్ సభ్యులు బెల్లంకొండ ప్రసేన్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని స్థానిక కృష్ణవేణి హైస్కూల్లో రిటైర్డ్ ఎంఈవో కేవిఆర్ నర్సింహారెడ్డి రచించిన చుక్కదీపాలు పుస్తకావిష్కరణ సభకు హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక చైతన్యానికి స్ఫూర్తిగా, ఆత్మీయ అనురాగాలను ప్రేరేపించే దిశగా నర్సింహారెడ్డి కవితలు నిలుస్తాయన్నారు. అనంతరం కెవిఆర్ నర్సింహారెడ్డి దంపతులను ఘనంగా సత్కరించారు. తండ హరీష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కె.సత్యనారాయణ, భూపాల్‌రెడ్డి, ఖుర్షిద్, యాకమ్మ, కుమారస్వామి, రమేష్, సత్యనారాయణ, అజయ్‌సారథిరెడ్డి, కిరణ్మయి, జ్యోతిర్మయి, కరుణామయి, ప్రీతిరెడ్డి, శ్రీనివాస్, నాగేందర్, రమణారెడ్డి, సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలి

**-జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్‌వత్సల్‌టొప్పొ**

మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్3,ప్రభాతవార్త:



తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్‌వత్సల్‌టొప్పొ అన్నారు. శుక్రవారం దొడ్డి కొమురయ్య జయంతిని పురస్కరించుకొని కలెక్టరేట్‌లో జిల్లా వెనుకబడిన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జెసి తెలంగాణ ఉద్యమంలో దొడ్డి కొమురయ్య చేసిన త్యాగాలు చిరస్మరణీయమని వారు చేసిన పోరాటాల ను కొనియాడారు. బి.శ్రీనివాసరావు, వసతిగృహ సంక్షేమ అధికారులు, జిల్లా అధికారులు, యాదవ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మన ప్రాణాల రక్షణ మన చేతుల్లోనే

**-ఎస్సై వీరభద్రరావు**

మరిపెడ,ఏప్రిల్3,ప్రభాతవార్త:



ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం ద్వారా మన ప్రాణాల రక్షణ మన చేతుల్లోనే ఉంటుందని మరిపెడ ఎస్సై వీరభద్రరావు అన్నారు. జిల్లా ఎస్పి శబరీష్ ఆదేశాల మేరకు శుక్రవారం మండలంలోని ఉల్లెపల్లి, తాళ్లఊకల్, మున్సిపాలిటి పరిధిలోని 8,9వార్డుల్లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో హెల్మెట్ వాడకంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అనేకమంది వాహనదారులు రోడ్డు ప్రమాదాల్లో కేవలం హెల్మెట్ ధరించకపోవడం వలన తలకు బలమైన గాయాలు తగిలి ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు అనేకం ఉన్నాయని అన్నారు. హెల్మెట్ ధరించడం చట్టపరమైన బాధ్యతే కాకుండా కుటుంబానికి రక్షణ కవచమని పెర్కొన్నారు. ఇప్పటికైనా ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించడం అలవాటు చేసుకొని సురక్షిత ప్రయాణాన్ని కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## దొడ్డి కొమురయ్య ఆశయ సాధనకు యువత కృషి చేయాలి

**సర్పంచ్ రాయిలి భవానీ శేఖర్, యూత్ నాయకుడు జక్కుల కృపాకర్**

ఇనుగుర్తి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:

నిరంకుశ నిజాం పాలనపై గర్జించిన తొలి అమరుడు, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య 99వ జయంతి వేడుకలు చిన్నముప్పారం గ్రామంలో ఘనంగా జరిగాయి. యాదవ్ యంగ్‌స్టార్ యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, యువకులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ రాయిలి భవాని శేఖర్, యాదవ్ యంగ్‌స్టార్ యూత్ అధ్యక్షుడు జక్కుల కృపాకర్ మాట్లాడుతూ... నిజాం గడీల పాలనను గడగడలాడించిన దొడ్డి కొమురయ్య పోరాట పటిమను కొనియాడారు. సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన బలిదానం చరిత్రలో ఎప్పటికీ చిరస్మరణీయంగా నిలిచి పోతుందన్నారు. ఆయన ఆశయ సాధన కోసం నేటి యువత నడుంబిగించాలని, ఆయన చూపిన బాటలో నడవాలని వారు పిలుపునిచ్చారు. ఈ జయంతి వేడుకలలో వార్డు సభ్యులు, యాదవ కుల పెద్దలు, కమిటీ బాధ్యులు, యంగ్‌స్టార్ యూత్ సభ్యులతో పాటు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి అండగా పదవతరగతి స్నేహితుల బృందం

ఇనుగుర్తి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:

తోటి మిత్రుడి కుటుంబానికి అండగా నిలబడి అదర్శంగా నిలిచారు 20002001 విద్యా సంవత్సరం పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు. ఇటీవల అకాల మరణం చెందిన తమ మిత్రుడు మట్టపల్లి మధు అకాల మరణం ఆ కుటుంబంలో తీరని చీకట్లను నింపగా, తామున్నామంటూ తోటి మిత్రులు ముందుకొచ్చారు. మధు మరణవార్త విని కుంగిపోయిన అతని స్నేహితులు కేవలం సంతాపానికే పరిమితం కాకుండా ఆ కుటుంబానికి చేతనైన సాయం చేయాలని నిర్ణయించుకున్నారు. మధు లేని లోటు ఆ కుటుంబానికి ఎవరూ పూడ్చలేనిదని 20002001 టెన్త్ క్లాస్ బ్యాచ్ తరపున ఆర్థిక సహాయాన్ని మరియు నిత్యావసరాలను సేకరించారు. శుక్రవారం నాడు మధు స్వగృహానికి చేరుకున్న మిత్రబృందం, అతని భార్య పిల్లలను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించారు. ఆ కుటుంబానికి కొంతకాలం పాటు ఆహార భద్రత కల్పించేలా అర క్వింటా బియ్యం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరాం చందర్, ఆవుల యాకన్న, ఆవుల వీరన్న, యంజల కుమారస్వామి, సొప్పరి సంపత్, సుంకరి శివ, మట్టపల్లి అశోక్, చాపల మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు



## రాములు కుటుంబానికి అండగా ఉంటాం

**టిఆర్ఎస్ యూత్ నాయకులు శివప్రసాద్**

నరసింహుల పేట ఏప్రిల్ 3 ప్రభాతవార్త

ఇటీవల మృతి చెందిన దూరు రాములు కుటుంబానికి అండగా



ఉంటామని టిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు నకరికంటి శివప్రసాద్ గ్రామ పార్టీ అధ్యక్షుడు కొండపత్తిని జగదీశ్వర్ అన్నారు. శుక్రవారం వారి కుటుంబాన్ని పరామర్శించి అనంతరం వారి కుటుంబానికి టీ ఆర్ ఎస్ పార్టీ తరఫున ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ మిర్యాల వెంకన్న కొమర ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమరయ్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి రేఖ అనిల్**

నరసింహుల పేట ఏప్రిల్ 3 ప్రభాత వార్త

దొడ్డి కొమరయ్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని డోర్నకల్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యువజన ప్రధాన కార్యదర్శి రేఖ



అనిల్ యాదవ్ ఉపసర్పంచ్ కాస యాకయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని దొడ్డి కొమరయ్య 99 వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం వారు మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వ్యక్తి చాకిరి విముక్తి కోసం వీరోచితంగా పోరాడిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధుడు కొనియాడారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు సూరబోయిన సతీష్ హమాలీ సంఘం మండల అధ్యక్షుడు సురబోయిన మల్లయ్య యాదవ్ సంఘం నాయకులు రేఖ శీను తండ యాకయ్య వీరన్న అనిల్ రమేష్ రెడ్యా తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బాలో ఇంటర్ దరఖాస్తుల ఆహ్వానం

ఐనవోలు,ప్రభాతవార్త

మండల కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ బాలిక విద్యాల యంలో 202627 సంవత్స రానికి సంబంధించి ఇంటర్ ప్రథమ సంవత్స రం లోని బైపిసి గ్రూపులో 40 సీట్లను భర్తీ చేయుటకు విద్యా ర్థుల నుంచి దరఖాస్తులను ఆ హ్వానిస్తున్నట్లు ఆ విద్యాలయ ప్రత్యేక అధికారి కోటగిరి సునీ త శుక్రవారం ఒక ప్రకటన ద్వా రా తెలిపారు. ఇటీవల పదవ తరగతి పరీక్షలు రాసిన విద్యా ర్థులు ఈ పరీక్షకు దరఖాస్తు చే సుకోవడానికి అర్హులని తెలి పారు. దరఖాస్తులు అధికారిక వెబ్సైట్లో ఈనెల 15న నుండి స్వీకరించబడతాయని ప్రవేశ పరీక్ష మే 3న జరగనున్నట్లు పేర్కొన్నారు.

## హామీలు అమలు పరచడంలో ప్రభుత్వం విఫలం

**మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్**

నరసింహుల పేట ఏప్రిల్ 3 ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల మేనిఫెస్టో ఇచ్చిన హామీలను అమలు పరచడంలో పూర్తిగా విఫలం చెందిందని డోర్నకల్ టిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే డి.ఎస్ రెడ్యానాయక్ విమర్శించారు. శుక్రవారం మండలంలోని



రూపుల తండా గ్రామానికి చెందిన గుగులోతు వెంకన్న మంజుల కుమార్తె హిమబిందు ప్రవీణ్ ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఎన్నో హామీలు ఇచ్చి అధికారం చేపట్టి రెండున్నర సంవత్స రాలు కావస్తున్నప్పటికీ ఇచ్చిన హామీలను అమలు పరచకుండా కేవలం మాటలతోనే ప్రభుత్వం కొనసాగుతుందని ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలుపరచాలని లేనిపక్షంలో హామీలు అమలు కోసం ప్రజల పక్షాన పోరాటం చేస్తామని దీనికి కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు లక్ష్మ ణ్ నీలా తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ ఉప్పలయ్య

నరసింహుల పేట ఏప్రిల్ 3 ప్రభాతవార్త

మండలంలోని పడమటిగూడెం గ్రామంలో బాలవికాస్ ఆధ్వర్యంలో శుక్రవారం జలదానా కార్యక్రమం నిర్వహించి సర్పంచ్ ఉప్పలయ్య



చలివేంద్రాన్ని ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో ఎండాకాలం దృష్టిలో పెట్టుకొని గ్రామ కూడలిలో చలివేంద్రం ఏర్పాటు చేయడం పట్ల అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బాలవికాస్ కోఆర్డినేటర్ కందుకూరి సుకన్య స్వర్ణలత ఉపసర్పంచ్ నవీన్ రెడ్డి వార్డు సభ్యులు వెంకటమ్మ యాకయ్య సుజాత హేమలత ఆసియా బేగం స్వామి నాయక్ యాకన్న గ్రామ పెద్దలు మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కుంకుమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

పరకాల ఏప్రిల్ 3 (ప్రభాతవార్త )

పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా జ్యోతి ధర్మారెడ్డి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా శుక్రవారం పరకాల పట్టణంలోని శ్రీ కుంకుమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీఆర్ఎస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు,



12వ వార్డు కాంటెస్టెంట్ కౌన్సిలర్ గంట కళావతి ఆధ్వర్యంలో మహిళా నాయకులు పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా గంట కళావతి మాట్లాడుతూ చల్లా జ్యోతి ధర్మారెడ్డి దంపతులు ఇలాగే మరెన్నో పెళ్లిరోజు వేడుకలు ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో స్థానిక మహిళా నాయకులు గుడెల్లి రజిత, బండి శ్రావణి, ఎండి షాహిన్, అంబీరు ఉమా, జరీనా, వడ్డేపల్లి రాణి తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి సాయం

*కొత్తగూడ, ఏప్రిల్ 3, ప్రభాత వార్త*

మండలంలోని దుర్గారం గ్రామానికి చెందిన చిడం రమేష్ ఆదిలక్ష్మీ



ల కూతురు చిడం హాసిని ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి సూచన మేరకు హాసిని దశ దిన కర్మలకు 50 కేజీలు బియ్యం, గ్లాసులు, ప్లేట్లు అందజేసినట్లు ఉప సర్పంచ్ చాగంటి స్వరూప అశోక్ తెలిపారు. కార్యక్రమంలో జల్లి మురళి, నరెడ్ల విజయ్,అర్వపల్లి మహేష్, కున్సోత్ యాకూబ్, పత్తిపాక వెంకన్న చారి, వన ప్రేమి పుల్సం సాంబయ్య , బోడ దేవ్ సింగ్, గండేల కర్ణాకర్ పాల్గొన్నారు.

## వృద్ధుల పోషణ సంరక్షణ చట్టం అమలు చేయండి

### ఆర్డిఓ కి వినతిపత్రం అందజేసిన సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్

*మార్చి 03, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

వృద్ధుల కేసులు సత్వర పరిష్కారమునకు వేచి చూస్తున్నారు అని సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గోపాలపురం హనుమకొండ జిల్లా ప్రతినిధులు హనుమకొండ రెవెన్యూ డివిజనల్ అధికారి రమేష్ రాథోడ్ ని శుక్రవారం నాగులగం నరసయ్య ఉపాధ్యక్షులు ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించడం అయింది. 2007 తల్లిదండ్రులు వృద్ధుల పోషణ సంరక్షణ చట్టం 2011 నియమావళి అమలులో జరుగుతున్న జాప్యమును గూర్చి సత్వర న్యాయమునకు రెవెన్యూ డివిజనల్ అధికారి కి నివేదించుట జరిగినది. ప్రప్రదముగా 2007 తల్లిదండ్రులు వృద్ధుల పోషణ సంరక్షణ చట్టం నియమాలు 2011 అనుసరించి వృద్ధుల కేసుల పరిష్కారమునకు రెవెన్యూ డివిజనల్ అధికారి ఆధ్వర్యంలో ట్రిబ్యునల్ ఏర్పాటు చేసి సభ్యులను నియమించుట జరిగినది, తద్వారా వయోవృద్ధులను నుండి వచ్చు ఫిర్యాదులను పరిష్కరించుటకు రెవెన్యూ డివిజనల్ అధికారి సమావేశాలు పరిచి, అందులో జరుగుతున్న జాప్యమునకు వయవృద్ధులు మానసికంగా ఆవేదన చెందుతున్నారు అని జిల్లా కలెక్టర్ కి మరియు ఆర్డీవో కి తమ ఫిర్యాదులను సమర్పించుకుంటూ వయోవృద్ధులు తమకు న్యాయం చేకూర్చుందని ఆశిస్తూ వారి ముందుకు వస్తున్నారు. కానీ పరిపాలన పరమైన కార్యక్రమాల ద్వారా న్యాయం జరుగుటకు కాలయాపన జరుగుతున్నది, మరియు తీర్పులు వచ్చినను అమలులో జరుగుతున్న జాప్యము వలన ఆవేదనకు గురి ఆగుతున్నారు. కనుక రెవెన్యూ డివిజనల్ అధికారి ఫిర్యాదుల సత్వర పరిష్కారమునకు ప్రాధాన్యత క్రమంలో కేసులు పరిష్కరించాలని ప్రతినిధి వర్గం విజ్ఞప్తి చేసింది, మరియు ట్రిబ్యునల్ లో సభ్యులుగా 2018 నుండి పనిచేయుచున్న మా స్వచ్ఛంద సంస్థకు సభ్యులుగా అవకాశం ఇవ్వగలరని విజ్ఞప్తి చేయుట జరిగినది. చట్టంపై అవగాహన కలగ జేయుటకు గ్రామీణ ప్రాంతాలలో అవగాహన కలగజేయుటకు కుటుంబ సభ్యుల బాధ్యతలను తెలియజేయుటకు మరియు చట్టంపై అవగాహన కలగజేయుటకు గ్రామీణ ప్రాంతాలలో గ్రామసభ నిర్వహించుటకు సమయం కేటాయించవలసినదిగా ఆర్డీవో గారిని కోరుట జరిగినది, సానుకూలంగా స్పందించిన ఆర్డిఓ వయో వృద్ధుల పట్ల ప్రాధాన్యత క్రమంలో కేసుల పరిష్కారానికి గౌరవప్రదమైన సేవలందించడానికి తమ వంతు కృషి చేయగలమని తెలియజేశారు. ఈ ప్రతినిధి వర్గంలో నాగులగాం నరసయ్య ఉపాధ్యక్షులు, తీరాల యుగంధర్ కార్యదర్శి , చిదురాల సత్యనారాయణ, మార్క రవీందర్ గౌడ్ సంయుక్త కార్యదర్శి గంగారపు యాదగిరి, గోకారపు రాజేందర్ , తాడూరు లక్ష్మీ నారాయణ, వర్ధల్లి మలహాలరావు, శివనా ధుని రమేష్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ డివిజనల్ అధికారి రమేష్ రాథోడ్ ని ప్రతినిధులు బొకేలు శాలువాతో ఘనంగా సత్కరించారు.




## అభయారణ్యంలో పిసిసిఎఫ్ పర్యటన

*గూడూరు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త*

వన్యప్రాణి విభాగం గూడూరు డివిజన్ పరిధిలోని అభయారణ్య ప్రాంతంలో అటవీశాఖ పిసిసిఎఫ్, చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ వినయ్ కుమార్ శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగాపాఖాల వన్యప్రాణి సంరక్షణ కేంద్రాన్ని సందర్శించారు. పర్యాటక అభివృద్ధి పనులకు సంబంధించి



పాఖాల బయోడైవర్సిటీ (జీవవైవిధ్యం), భీమునిపాదం జలపాతం వద్ద జరుగుతున్న ఎకోటూరిజం అభివృద్ధి పనులను పరిశీలించి ప్రగతిపై సమీక్షి ంచారు. పాఖాల వన్యప్రాణి సంరక్షణ కేంద్రంలో వన్యప్రాణుల ఆవాసాల రక్షణ, మెరుగుదల కోసం తీసుకుంటున్న చర్యలను పరిశీలి ంచారు. వైల్డ్ లైఫ్ డివిజన్ పరిధిలోని మట్టెవాడ అటవీ ప్రాంతంలోని పులిమడుగు, మడగూడ వద్ద ఉన్న గ్రీన్ హిల్స్ బేస్ క్యాంపులను సందర్శించి, క్షేత్రస్థాయి సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు.ఈ పర్యటనలో ఆయన వెంట భద్రాద్రి కొత్తగూడెం సిసిఎఫ్ డాక్టర్ భీమా నాయక్, వరంగల్, మహబూబాబాద్ డిఎఫ్ఓ లు అనుజ్, విశాల్ బత్తుల, ఎఫ్డిఓ చంద్రశేఖర్, గూడూరు ఎఫ్ఆర్ఓ సురేష్ తో పాటు పలువురు ఎఫ్ఆర్ఓలు, డిఆర్వోలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. వన్యప్రాణి విభాగం అభయారణ్యంలో పిసిసిఎఫ్ పర్యటన వల్ల అడవుల రక్షణ, పర్యాటక రంగ అభివృద్ధికి మరింత ఊతం లభించే అవకాశం ఉందని ఎఫ్ ఆర్ ఓ సురేష్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## అటవీ హక్కుల పత్రాల కలకలం 2, 3 సిరీస్ బుక్కులన్నీ నకిలీవేనా?

*కొత్తగూడ ఏప్రిల్ 03 ప్రభాత వార్త :*

మండలం అటవీ భూముల అన్యాక్రాంతంపై అటవీశాఖ ఉక్కుపాదం మోపుతోంది. గత కొంతకాలంగా పంపిణీ అయిన అటవీ హక్కుల పత్రాలఆర్ వో ఎఫ్ ఆర్ విషయంలో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వస్తున్నాయి. ముఖ్యంగా 2, 3 సిరీస్‌తో ఉన్న అటవీ బుక్కులన్నీ నకిలీవని అధికారులు అనుమానిస్తున్నారు. దీనిపై ప్రస్తుతం క్షేత్రస్థాయిలో అటవీశాఖ అధికారులు ముమ్మర తనిఖీలు చేపట్టారు.గతంలో అటవీ శాఖ, రెవెన్యూ, పంచాయతీ కార్యదర్శు లసర్వే చేసే వాళ్ళు. ఫేస్ టు సర్వే జరిగేటప్పుడు కేవలం రెవెన్యూ శాఖ అధికారులు మాత్రమే చేశారు. పంచాయతీ కార్యదర్శులు పెన్ డౌన్ నిరసన సమయంలో, రెవెన్యూ అధికారులు ఈ బుక్కులను విడుదల చేశారు. అయితే, ఇందులో జిపిఎస్ పాయింట్లు కు భూములు ఇక్కడ చూపించడం లేదని, రెవెన్యూ భూములకు కూడా హక్కు పత్రాలు, అడవిని,కుంటలు, కొంతమంది జిపిఎస్ పాయింట్లు పస్రా,చింతగట్టు తండా వరకు జిపిఎస్ పాయింట్లు ఉన్నాయని,కాస్తులో 9 ఎకరాలు ఉన్నట్లుగా బుక్కులో ఉన్నట్లు తీసుకున్నారు. 2005 కంటే




తరువాత సాగులో ఉన్నట్లు నిర్ధారించే డీ ఎఫ్ వో బీట్ ఆఫీసర్ల సంతకాలు వీటిపై లేకపోవడం గమనార్హం. కొంతమంది సాగులో భూమి లేకపోయినా అడవిని కొలిపించుకుని పట్టాలు పొందినట్లు ఫిర్యాదులు వచ్చాయి. రికార్డులతో సరిపోలని పత్రాలను ఉన్నత అధికారులకు పంపిస్తామని రద్దు చేసే అవకాశం ఉంది.కొంతమందికి డబల్ బుక్స్ వచ్చినట్లు అధికారులు హెచ్చరిస్తున్నారు. మండలంలో చాలా భూముల వరకు 2 3 సిరీస్ తో కూడిన బుక్కులు ఉన్నట్టు తెలుస్తుంది.




## కొనుగోలు కేంద్రంలో కౌంటర్లు పెంచాలి

*కేసముద్రం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త*

మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ధన్నసరి సొసైటీ ద్వారా కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌లో నిర్వహిస్తున్న మొక్కజొన్న కొనుగోలు కేంద్రంలో ఒకే ఒక్క కౌంటర్ ఏర్పాటు చేయడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న ఆరోపించారు. శుక్రవారం



ఆయన కేసముద్రం మార్కెట్‌లోని రిజిస్ట్రేషన్ కౌంటర్ వద్ద మాట్లాడుతూ మొక్కజొన్న విక్రయానికి రైతులు ముందుగా రిజిస్ట్రేషన్ చేయించుకోవడం, కాంటా అయిన తర్వాత వివరాలు నమోదు చేయించడం వంటి అన్ని ప్రక్రియలకు ఒకే కౌంటర్ ఏర్పాటు చేశారని, దీంతో రైతులు గంటల తరబడి క్యూలో నిలబడాల్సి వస్తోందని, తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారన్నారు. కష్టపడి పండించిన పంటను మార్కెట్‌కు తెస్తే ఇక్కడ కూడా రైతులను ఇబ్బందులకు గురి చేయడం అన్యాయమన్నారు. మొక్కజొన్న కొనుగోళ్లలో ఎకరానికి కేవలం 26.5 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తున్నారని, ఎకరానికి 40 క్వింటాళ్ల చొప్పున కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. క్వింటాకు రూ.330 బోనస్ ఇవ్వాలని కోరారు.కొనుగోలు కేంద్రంలో మూడు నుంచి నాలుగు కౌంటర్లు ఏర్పాటు చేసి రైతుల రద్దీ తగ్గించాలని, రిజిస్ట్రేషన్ ప్రక్రియను సులభతరం చేసి సమయాన్ని ఆదా చేయాలని, రైతులు ఎక్కువసేపు నిలబడకుండా టోకెన్ విధానం అమలు చేయాలని కోరారు. మార్కెట్ యార్డులో తాగునీరు, నీడ, విశ్రాంతి సౌకర్యాలు కల్పించాలని, రైతులు తెచ్చిన ఉత్పత్తులను వెంటనే తూకం వేసి వెంటనే చెల్లింపులు కూడా చేయాలని అన్నారు. అధికారులు రైతుల సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి వెంటనే చర్యలు తీసుకోవాలని వెంకన్న డిమాండ్ చేశారు. రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని అన్నారు. ఆయన వెంట సిపిఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఐ ని మర్యాదపూర్వకంగా కలిసి న ఉపసర్పంచ్

*గంగారం ఏప్రిల్ 3,ప్రభాతవార్త*



గూడూరు సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సీఐ వినయ్ కుమార్ ని గంగారం మండలం మర్రిగూడెం ఉపసర్పంచ్ సువర్ణపాక దీపక్, మాజీ ఎంపిటిసి పెనుక సురేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జున్ను అశోక్ లు శుక్రవారం గూడూరు పోలిష్ స్టేషన్ లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసారు

## ధర్మపురంలో తంపుల రాజేందర్‌కు ఘన నివాళులు

*ధర్మసాగర్, ఏప్రిల్ 3 (ప్రభాతవార్త):*

ధర్మసాగర్ మండలం ధర్మపురం గ్రామానికి చెందిన తంపుల రాజేందర్ పరమపదించిన విషయం తెలిసిన వెంటనే గ్రామ సర్పంచ్ రమ రగోతం రెడ్డి వారి నివాసానికి చేరుకుని పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పడంతో పాటు రూ. 5,000 ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కూడా పాల్గొని తమ సంతాపాన్ని తెలియజేశారు. కుటుంబ సభ్యులకు ఈ కష్టసమయంలో అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# చెరువుల పునరుద్ధరీకరణకు ప్రత్యేక కార్యాచరణ

**చిన్న వడ్డేపల్లి, ఉర్సు రంగ సముద్రం చెరువులలో పూడికతీత శంకుస్థాపన**

**రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ**



**వరంగల్ సిటీ ఎప్రిల్ 3 ప్రభాతవార్త**

నగరంలోని చెరువుల పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణను అమలు చేస్తోందని రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ తెలిపారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా తూర్పు నియోజకవర్గంలో నిర్వహించిన కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అమృత్ 2.0 పథకం కింద రూ.6 కోట్ల వ్యయంతో చిన్న వడ్డేపల్లి చెరువు, ఉర్సు రంగసముద్రం చెరువుల పునరుద్ధరణ, పునర్జీవన పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పట్టణాల్లో చెరువుల పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. చెరువుల అభివృద్ధి ద్వారా భూగర్భ జలాల పెరుగుదలతో పాటు పర్యావరణ పరిరక్షణ, నగర సౌందర్యం మెరుగు పడుతుందని పేర్కొన్నారు. చెరువులను శుభ్రపరిచి ట్యాంక్‌బండ్ తరహాలో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఉర్సు రంగసముద్రం, దేశాయిపేట చెరువుల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు, పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందిస్తామని తెలిపారు. వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు డా. సత్య శారద, చాహత్ బాజ్‌పాయ్, కార్పొరేటర్లు సురేష్ జోషి, మరుపల్ల రవి, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారం మండలంలో విచ్చలవిడిగా బెల్ట్‌షాపుల్లో మద్యం విక్రయాలు

**-తాగినోళ్లకి తాగినంత**

**-బెల్ట్‌షాపుల్లో అధిక ధరలకు మద్యం విక్రయాలు**

**-వైన్‌షాపుల్లో దొరుకని లైట్‌బీర్లు.. బెల్ట్‌షాపుల్లో యదేచ్ఛగా అమ్మకాలు**

**-చోద్యం చూస్తున్న అధికారులు**



**బయ్యారం,ఏప్రిల్3,ప్రభాతవార్త:**

బయ్యారం మండలవ్యాప్తంగా ఎక్కడపడితే అక్కడ బెల్ట్‌షాపుల్లో మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. మండలంలో మద్యం వ్యాపారం బెల్టుషాపుల ద్వారా ఇష్టారాజ్యంగా సాగుతుంది. కిరాణ షాపుల్లోనే నిత్యవసర సరుకులు విక్రయించినట్లుగా మద్యం అమ్మకాలను సాగిస్తున్నారు. వైన్ షాపుల్లో దొరుకని బ్రాండ్‌లు కూడా బెల్ట్‌షాపుల్లో పుష్కలంగా లభిస్తున్నాయి. మండలంలో ఇంతా జరుగుతున్న సంబందిత అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. క్షేత్రస్థాయిలో ఒక్కో గ్రామంలో పదుల సంఖ్యలో బెల్ట్‌షాపుల నిర్వహణ జరుగుతున్న విషయం ఎక్సైజ్ అధికారులకు తెలిసినా తమకెమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వైన్‌షాప్‌ల కంటే బెల్టుషాపుల్లో మద్యం సీసాలపై ఎమ్మార్పి ధర కంటే రూ.10 నుండి 20వరకు పెంచి విక్రయిస్తున్నారని ఆరోపిస్తున్నారు. మద్యం ప్రియులు తప్పనిసరి పరిస్థితుల్లో అధిక ధరలు వెచ్చించి కొనుగోలు చేయాల్సిన దుస్థితి నెలకొందని వాపోతున్నారు. ఇప్పటికైనా సంబందిత అధికారులు స్పందించి బెల్ట్‌షాపులను అరికట్టాలని పలువురు మహిళలు కోరుతున్నారు.

# మైనర్లకు నిషేధిత పొగాకు ఉత్పత్తుల విక్రయం ఒకరి అరెస్ట్

**ఏప్రిల్ 03(ప్రభాతవార్త)కాజీపేట్ మండల్**



కాజీపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని చైతన్యపురి ప్రాంతంలో గల సెయింట్ థామస్ పాఠశాల సమీపంలో మైనర్లకు పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం నిషేధించిన గుట్కా, అంబర్ ప్యాకెట్లు, సిగరెట్లను విక్రయిస్తున్న ఒక వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. సంఘటన స్థలానికి శుక్రవారం ఉదయం సుమారు 1:00 గంటల సమయంలో హెడ్ కానిస్టేబుల్ సారయ్య పిసి మోహన్ నాయక్ చైతన్యపురి ఏరియాలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, సెయింట్ థామస్ పాఠశాల పక్కన ఉన్న కిరాణా షాప్ వద్ద ఒక వ్యక్తి అనుమానాస్పదంగా కనిపిస్తూ మైనర్లకు నిషేధిత పదార్థాలను అమ్ముతున్నట్లు సమాచారం తెలుసుకొని పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని తనిఖీ చేయగా, సదరు వ్యక్తి వద్ద ఒక ప్లాస్టిక్ సంచిలో నిషేధిత పొగాకు ఉత్పత్తులు లభించాయి. నిందితుడి, భూక్యా. ప్రశాంత్, తండ్రి పేరు రాములు, వయస్సు 30 సంవత్సరాలు నివాసం ప్రశాంత్ నగర్, వడ్డెపల్లి సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో తక్కువ ధరకు పొగాకు ఉత్పత్తులను కొనుగోలు చేసి, మైనర్లకు, విద్యార్థులకు ఎక్కువ ధరకు విక్రయిస్తున్నట్లు విచారణలో అంగీకరించాడు. స్వాధీనం చేసుకున్న వస్తువులు, నిందితుడి వద్ద నుండి మొత్తం రూ.4,815/విలువైన పొగాకు ఉత్పత్తులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటిలో అంబర్ టొబాకో పౌచ్‌లు వివిధ రకాల సిగరెట్ ప్యాకెట్లు ఉన్నాయి. పోలీసుల హెచ్చరిక, ఈ సందర్భంగా పొగాకు ఉత్పత్తుల విక్రయదారులకు పోలీసులు కింది హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మైనర్లకు (18 ఏళ్ల లోపు వారికి) పొగాకు ఉత్పత్తులను విక్రయించరాదు. విద్యాసంస్థల(పాఠశాలలు, కళాశాలలు) చుట్టూ 100 యార్డ్స్ పరిధిలో సిగరెట్లు లేదా ఇతర పొగాకు ఉత్పత్తులను అమ్మడం చట్టరీత్యా నేరం. ఈ నిబంధనలను అతిక్రమించే వారిపై సిఓటిపిఏ చట్టం, జువైనల్ జస్టిస్(జెజె)చట్టం ప్రకారం కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేశారు. నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు అతనిపై సిఆర్, నెంబర్ 84/2026 కింద అండర్ సెక్షన్ 6 సిఓటిపిఏ చట్టం, సెక్షన్ 77(జెజె చట్టం, ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు. కాజీపేట పోలీస్ స్టేషన్, ఎస్ఐ బి.శివ తెలిపారు.

# అమెరికా యుద్దోన్మాదంపై మోడీ మౌనం వీడాలి

**పార్లమెంటు సాక్షిగా అమిత్ షా పచ్చి అబద్దాలు**

**లొంగిపోయిన మావోయిస్టులపై ప్రభుత్వ నిర్బంధం**

**మాజీ మావోయిస్టులు బూర్జువా పార్టీలతో కలవద్దు**

**సీపీఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె. నారాయణ**

**హనుమకొండ బ్యూరో : ఏప్రిల్ 3.ప్రభాత వార్త.**

భారత దేశానికి నష్టం కలిగిస్తున్న అమెరికా యుద్దోన్మాదంపై ప్రధాని నరేంద్రమోడీ మౌనం వీడాలని సీపీఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె. నారాయణ అన్నారు. శుక్రవారం హనుమకొండ బాలసముద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ యుద్ధ కాంక్షతో అనేక దేశాలు ప్రభావితం అవుతున్నాయని, ఇంధన సరఫరాలో ఇక్కట్లతో పాటు భారతదేశంలోని రైతుల ఉత్పత్తులు, పండ్లు, కూరగాయలు, బియ్యం తదితర వస్తువుల ఎగుమతి నిలిచిపోయిందని అన్నారు. యుద్ధం ప్రభావంతో దేశంలో అన్ని రకాల ధరలు పెరిగి పోతున్నాయని, ప్రజల ఇక్కట్లను తొలగించి భారత దేశ ఔన్నత్యాన్ని కాపాడేందుకు, ట్రంప్ దుర్మార్గాన్ని ఆపేందుకు మోడీ మౌనం వీడాలని అన్నారు. మోడీ యుద్ధం పేరుతో దాడి చేస్తున్న దేశాలతో మాట్లాడకుండా యుద్ధం వల్ల నష్ట పోతున్న ఇరాన్ తో మాట్లాడడం దేశానికి అవమానకరమని అన్నారు. ఒకవైపు అమెరికాలోనే 50 రాష్ట్రాలలో ట్రంప్ కు వ్యతిరేకంగా లక్షలాది మంది నిరసనలు తెలుపుతుంటే మన దగ్గర అసమర్థ ప్రధానిగా మోడీ బలహీనంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఇటీవల కేంద్ర హోం మంత్రి అమిత్ షా పార్లమెంటు సాక్షి గా అబద్దాలు వల్లే వేశారని, కమ్యూనిస్టులు, మావోయిస్టుల పట్ల తన అక్కసును వెల్లగక్కారని అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో సీపీఐ పాల్గొని అనేక త్యాగాలు చేసిందని, ఆనాడు బీజేపీ, ఆర్ఎస్ఎస్ లు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనలేదని అన్నారు. నక్సలైట్ ఉద్యమం నుండి విడిపడి బయటికి వచ్చిన గద్దర్ ను అమిత్ షా నక్సలైట్ అన్నారని, మరి అదే గద్దర్ చనిపోతే ప్రధాని మోడీ సంతాపం ఎందుకు వ్యక్తం చేశారని నారాయణ ప్రశ్నించారు. గద్దర్ చనిపోతే సంతాపం తెలిపినందుకు ప్రధాని మోడీని దమ్ముంటే అరెస్టు చేస్తారా అని, లేదా అసత్యాలు పలికిన అమిత్ షా పై కేసు పెడతారా అని ప్రశ్నించారు. హత్యానేరం మోపబడిన అమిత్ షా 12 మందిని చంపించి నిర్దోషినిగా ప్రకటించుకున్న చరిత్ర ఉందన్నారు. నక్సలైట్లను జన జీవన స్రవంతిలో కలవాలని మొదట కోరింది తామేనని, ఆపరేషన్ కగార్ నిలిపివేసి ఇరు వర్గాలు కాల్పుల విరమణ పాటించాలని తామే సూచించామని అన్నారు. కానీ కేంద్రం అమానుషంగా వ్యవహరించి బయటికి వచ్చిన హిడ్మా లాంటి నక్సలైట్లను వందల మందిని ఎన్ కౌంటర్ చేయించిందని ఆరోపించారు. లొంగిపోయిన మావోయిస్టులకు కూడా ప్రభుత్వం సరైన గౌరవం ఇవ్వడం లేదని, మావోయిస్టులు ఎవరితో మాట్లాడవద్దని నిబంధనలు పెడుతున్నారని అన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యాలయానికి వస్తామని చెప్పిన మావోయిస్టు నాయకులు పోలీసుల ఒత్తిడితోనే రాలేదని అన్నారు. లొంగిపోయిన మావోయిస్టులకు సరైన స్వేచ్ఛ, గౌరవం ఇవ్వడం లేదని అన్నారు. మావోయిస్టులు ఇప్పటికైనా స్వేచ్ఛగా, గౌరవంగా బతుకాలని, ప్రజాస్వామ్య బద్దంగా సీపీఐ వారికి అండగా ఉంటుందని చెప్పారు. 40 ఏండ్ల పాటు వారు జీవితాలను త్యాగం చేశారని, అలాంటి వారు బూర్జువా పార్టీలతో కలువ వద్దని, వారంతా వామపక్ష ఉద్యమంలో భాగం కావాలని కోరారు. కాగా ఇటీవల క్రిష్టియన్ మతంలో చేరితే ఎస్సీ కులం హోదా రద్దు అవుతుందని వచ్చిన తీర్పు సరికాదని, ఏ మతంలో చేరినా మనిషి కులం ఎన్నటికీ మారదని, క్రిష్టియన్ మతంలో చేరినా ఎస్సీ హోదా రద్దు కాదని అన్నారు. కేంద్రం చేపట్టిన ఎస్ఐఆర్ ను తాము వ్యతిరేకిస్తున్నామని, దేశంలో ఫెడరల్ వ్యవస్థను ద్వంసం చేసేందుకే కేంద్రం రాష్ట్రాలపై ఎస్ఐఆర్ ను ప్రయోగిస్తున్నదని అన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, రాష్ట్ర సమితి సభ్యులు అదరి శ్రీనివాస్, సిరబోయిన కరుణాకర్, జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి, సీనియర్ నాయకులు మోతె లింగారెడ్డి, ఎన్ ఎ స్టాలిన్, మునిగాల బిక్షపతి, ఎదునూరి వెంకట్రాజం, నేదునూరి రాజమౌళి, యెశబోయిన శ్రీనివాస్, కొట్టేపాక రవి, బత్తిని సదానందం తదితరులు పాల్గొన్నారు.

